వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 12
బుధవారం, 2 అక్టోబర్, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

### తీరొక్క పూలతో ఊరంతా పండగ..
## నేటి నుంచే 'బతుకమ్మ'

ప్రకృతిని, పువ్వులను దేవతలుగా కొలుస్తూ తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మ సంబురాలు తెలంగాణ ముంగిళ్లలోకి వచ్చేశాయి. సబ్బండ వర్గాలు ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ అంగరంగ వైభవంగా నిర్వహించే పూలపండగ బుధవారం నుంచే ప్రారంభం కాబోతోంది. దుర్గా నవరాత్రులతోపాటు కొనసాగే ఈ వేడుకలను తమ పుట్టింట్లో జరుపుకోవడానికి మహిళలు గ్రామాలు, పట్టణాలకు చేరుకుంటున్నారు.

## నల్లగొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేతలు నల్లగొండ జిల్లాపై విషం చిమ్ముతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మాది బుల్డోజర్ పాలన కాదు.. ప్రజాపాలన. మూసీ సుందరీకరణతోపాటు శుద్ధీకరణ చేస్తున్నాం. నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజలు నరకయాతన - మిగతా 2వ పేజీలో

# మూసీపై నిర్ణయాలన్నీ భారాస హయాంలోనే




### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను నిర్ధారించింది వాళ్లే
### డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలనీ అప్పుడే తీర్మానం
### వారు చేస్తే ఒప్పు.. మేము చేస్తే తప్పా?
### భారాసపై మంత్రి శ్రీధర్‌బాబు మండిపాటు

**హైదరాబాద్: మూసీ నది ప్రక్షాళన పథకాన్ని భారాస ప్రభుత్వ హయాంలోనే చేపట్టారని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. దాన్ని తాము ముందుకు తీసుకెళుతుంటే తప్పుపడుతున్నారని, ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మూసీ సుందరీకరణ, హైడ్రా కూల్చివేతలపై మంగళవారం ఆయన సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని భారాస నాయకులు రాజకీయం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.**

"2017లోనే మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్‌ను భారాస ప్రభుత్వం ఏర్పాటు చేసి, ఛైర్మన్‌నూ నియమించింది. ఇందుకోసం మల్టీపర్పస్ వెహికల్‌నూ సిద్ధం చేసింది. మూసీలో భారీగా కాలుష్యం ఉందని, ప్రక్షాళన చేయాలని 2017 మార్చి 25న జీవో 90 తీసుకొచ్చింది. ప్రాజెక్టును ఎలా చేపట్టాలన్న దానిపై 2018లో సమావేశం నిర్వహించారు. నదిలో ఆక్రమణలను గుర్తించాలని.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను నిర్ధారించాలని ఆదేశించారు. అప్పటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ దీనిపై అనేక సమావేశాలు నిర్వహించారు. 2021లో జూన్ 25న మరో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ మొదలుపెట్టాలని.. అక్రమ కట్టడాలను కూల్చివేయాలని, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని వారి హయాంలోనే నిర్ణయం తీసుకున్నారు. మొత్తం మూడు జిల్లాలు, 14 మండలాలు, 47 గ్రామాల్లో సర్వే చేసి.. నది ఒడ్డు నుంచి 50 మీటర్లు బఫర్ జోన్‌గా గుర్తించి.. ఉత్తర్వులు జారీచేశారు. మూసీ సుందరీకరణకు మ్యాపులు సహా అంతా సిద్ధం చేసి యథావిధిగా ఆ పథకాన్ని పక్కనపెట్టారు. ఇప్పుడు మా ప్రభుత్వం హైదరాబాద్‌ను విశ్వసుందర నగరంగా చేయాలని, మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని, దీన్నొక గ్రోత్ కారిడార్‌గా మార్చాలన్న సదుద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలను భారాస అడ్డుకుంటూ బురద చల్లేందుకు ప్రయత్నిస్తోంది. మూసీ ప్రక్షాళన పనులు వారు చేస్తే ఒప్పు.. మేము చేస్తే తప్పు అన్నట్లు ఆ పార్టీ నాయకులు - మిగతా 2వ పేజీలో

# హైడ్రాకు ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్:** హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ(హైడ్రా)కి విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా ఉండనుంది. ఇటీవల ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. వాటిని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ నివృత్తి చేయడంతో గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

**బలోపేతం దిశగా..**

చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు, ఆటస్థలాలు సహా ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాలు సంభవించినపుడు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకొని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపకశాఖ సేవలకు సంబంధించి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ తదితర లక్ష్యాలతో జులై 19న జీవో ఎం.ఎస్.నం.99 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని దీని పరిధిలో చేర్చింది. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తుండగా, ఆర్డినెన్స్‌తో మరిన్ని కీలకమైన అధికారాలు హైడ్రాకు - మిగతా 2వ పేజీలో

# పకడ్బందీగా హెల్త్ ప్రొఫైల్

### 238 ప్రాంతాల్లో రేపటి నుంచి పైలట్ సర్వే
### దసరాలోపు రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ
### కలెక్టర్ల వీసీలో మంత్రి పొంగులేటి ఆదేశాలు
### ఎల్ఆర్ఎస్‌లో పలు జిల్లాల వెనుకబాటుపై అసంతృప్తి



**హైదరాబాద్:** కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టును సీఎం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్మార్ట్ కార్డులు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)లు, ఎల్ఆర్ఎస్, 2 పడక గదుల ఇళ్లు, ధాన్యం కొనుగోళ్లు.. తదితర అంశాలను సమీక్షించారు.

**ప్రతి నియోజకవర్గానికీ ప్రత్యేకాధికారి**

'నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకోవాలి. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకోవాలి. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమిస్తున్నాం. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి' - మిగతా 2వ పేజీలో

## అధికారులు బీసీ సంక్షేమశాఖ గౌరవాన్ని పెంచాలి: మంత్రి పొన్నం



**హైదరాబాద్:** ఆదిలాబాద్ జిల్లాలోని గురుకులాల్లో విద్యార్థులకు యూనిఫాంలు అందించనందుకు అధికారులపై రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో క్రితంసారి పదో తరగతి పరీక్షల ఫలితాలు తక్కువగా రావడంపై మండిపడ్డారు. ఇతర శాఖలకు బీసీ సంక్షేమశాఖ ఆదర్శంగా ఉండాలన్నారు. శాఖ గౌరవాన్ని అధికారులు పెంచాలని సూచించారు. సచివాలయంలో ఆ శాఖపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 'రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలనలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నాం. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఎమ్మెల్యేలు గురుకులాలను సందర్శించాలి. అక్టోబరులో జిల్లాస్థాయి, నవంబరులో రాష్ట్రస్థాయి క్రీడలతోపాటు డిసెంబరులో ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్నివాల్ నిర్వహించనున్నాం. నవంబరు 1 నుంచి అన్ని గురుకులాలను సందర్శిస్తా. ఖమ్మం బీసీ స్టడీసర్కిల్ రాష్ట్రంలో ఉత్తమ పనితీరు కనబరుస్తోంది. బాగోలేని గద్వాల స్టడీసర్కిల్ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలి. గీతకార్మికులకు కాటమయ్య రక్షణ కవచంపై వారంలోపు శిక్షణ పూర్తి చేయాలి. ఈ నెల 8-9లోపు వాటి పంపిణీ చేపట్టాలి. ఈ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకునే అవకాశమున్న ప్రధానమంత్రి అచీవ్‌మెంట్ స్కాలర్‌షిప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి' అని పొన్నం సూచించారు. సమావేశంలో బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ బాలమాయాదేవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ) పాలసీలో ఇతర వర్గాలకు ఇచ్చిన మాదిరిగా బీసీలకు ప్రాధాన్యం కల్పించాలని బీసీ మేధోమథన సదస్సు తీర్మానించింది. ఈ మేరకు ఎంఎస్ఎంఈ మాజీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ చుక్కా కొండయ్యతోపాటు విశ్రాంత ఐఏఎస్‌లు, మేధావులు, పారిశ్రామికవేత్తలతో కలిపి ఒక ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయించింది. సచివాలయంలో మంగళవారం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావుతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించిన సదస్సులో పలు అంశాలపై చర్చించారు.

## అడిగింది రూ.10,320 కోట్లు.. ఇచ్చింది 416 కోట్లే

### రాష్ట్రానికి నామమాత్రంగా వరద సాయం నిధులు విడుదల చేసిన కేంద్రం
### బీజేపీపాలిత రాష్ట్రాలకు భారీ సాయం.. విపక్షాలపాలిత రాష్ట్రాలకు రిక్తహస్తం
### రూ. 5,858.6 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు విడుదల చేసిన కేంద్ర హోంశాఖ

**హైదరాబాద్/ న్యూఢిల్లీ:** రాష్ట్రంలో ఇటీవలి భారీ వర్షాలు, వరదల వల్ల రూ. 10,320.72 కోట్ల భారీ నష్టం జరగ్గా కేంద్రం మాత్రం జాతీయ విపత్తుల సహాయ నిధి (ఎన్డీఆర్ఎఫ్) నుంచి కేవలం రూ. 416.8 కోట్ల అత్తెసరు నిధులనే విడుదల చేసింది. కేంద్రం కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవనిరాష్ట్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్ర చరిత్రలో ఈ స్థాయిలో భీకర వరదలు ఎన్నడూ రాలేదని, తగిన రీతిలో నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా కేంద్రం నామమాత్రంగా నిధుల కేటాయింపులు జరిపిందని విమర్శిస్తున్నా యి. ఇటీవల వరదల బారిన పడిన 14 రాష్ట్రాలకు సంబంధించిన రాష్ట్ర విపత్తుల సహాయ నిధి (ఎస్డీఆర్ఎఫ్)లో కేంద్రం వాటా కింద మొత్తం రూ. 5,858.6 కోట్లను ఎన్డీఆర్ఎఫ్ నుంచి కేంద్ర హోం శాఖ మంగళవారం విడుదల చేసింది. బీజేపీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాలైన మహా రాష్ట్ర, ఏపీ, అస్సాం, బిహార్, గుజరాత్‌కు అధిక నిధులు అందించింది. విపక్షాల పాలనలో ఉన్న తెలంగాణ, కేరళ, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు కేంద్రం మొండిచేయి చూపిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# ఓటు వేయనందుకే కూల్చివేతలు

### నగర ప్రజలపైపగబట్టిన సీఎం రేవంత్‌రెడ్డి
### గోల్నాకలో మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా



**అంబర్‌పేట (హైదరాబాద్):** కాంగ్రెస్‌కు ఓటు వేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష కట్టి వారి ఇళ్లు కూల్చివేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. అడ్డిమార్ గుడ్డి దెబ్బగా సీఎం అయిన రేవంత్‌రెడ్డి కనీస అవగాహన లేకుండా అడ్డగోలు పాలన చేస్తూ ఆక్రమణలంటూ పేదలను రోడ్డు పాలు చేయడం అన్యాయమన్నారు. పేదల నివాసాలను కూలుస్తామంటే బీఆర్ఎస్ - మిగతా 2వ పేజీలో

# చీఫ్ ఆదేశాలతో పనిచేశానంటే సరిపోదు

### వ్యక్తిగత సమాచార సేకరణపై ఆధారాలున్నాయి
### ఎఫ్ఎస్ఎల్ నివేదిక ప్రకారం ఫోన్‌ట్యాపింగ్‌పై దర్యాప్తు కొనసాగాలి
### మేకల తిరుపతన్న బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు



**హైదరాబాద్:** "బాధ్యతాయుతమైన పోస్టులో ఉన్న మేకల తిరుపతన్న... చీఫ్ చెప్పినట్లుగా చేశానంటే సరిపోదు. తన విధులు, బాధ్యతలను గుర్తెరిగి, తన చర్యల పరిణామాలను కూడా తెలుసుకుని పనిచేయాల్సి ఉంటుంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో పలువురు వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించినట్లు ప్రాథమిక ఆధారాలున్నాయి. నిందితుల కాల్‌డేటాపై వచ్చిన ఎఫ్ఎస్ఎల్ నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగించాలన్న ప్రాసిక్యూషన్ వాదనతో ఏకీభవిస్తున్నాం. ఈ దశలో - మిగతా 2వ పేజీలో

## రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లు

2లో

ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు భట్టి ఆదేశం
గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా నిలవాలని ఆకాంక్ష
జపాన్ రాజధాని టోక్యోలో పర్యటన.. కంపెనీ సందర్శన

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 2 అక్టోబర్, 2024

# రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లు



**హైదరాబాద్:** రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. తెలంగాణలో నీటి లభ్యత, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలకు లోటు లేనందున రాష్ట్రమంతా గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయవచ్చన్నారు. దేశంలో గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా తెలంగాణ నిలవాలని ఆకాంక్షించారు. జపాన్ పర్యటనలో భాగంగా రాజధాని టోక్యోకు 100 కి.మీ. దూరంలో ఉన్న యమానాషీ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీని ఆయన సందర్శించారు. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, ఇతర పునరుత్పాదక విద్యుత్ సాంకేతికతలను పరిశీలించి అక్కడి శాస్త్రవేత్తల బృందంతో మాట్లాడారు. సౌర విద్యుత్ వినియోగించి నీటిని ఎలక్ట్రోలైజింగ్ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడగొట్టే యంత్ర విభాగాలను ఈ సంస్థ తయారు చేస్తోంది. ఇలా ఉత్పత్తి చేసిన హైడ్రోజన్‌ను రేసింగ్ కార్లకు ఇంధనంగా, సూపర్ మార్కెట్లలో ఫ్యూయల్ సెల్స్‌గా, ఫ్యాక్టరీల్లో బాయిలర్లకు ఉష్ణాన్ని అందించేందుకు ఇంధనంగా వినియోగిస్తున్నారని నిర్వాహకులు భట్టికి వివరించారు. ఈ ప్రక్రియలో సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తుండటంతో దీన్ని గ్రీన్ హైడ్రోజన్‌గా పేర్కొంటున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉత్పత్తి కానున్న గ్రీన్ హైడ్రోజన్‌ను స్థానిక ఎరువుల కర్మాగారాలు, ఆర్టీసీ, ఇతర పరిశ్రమలకు సరఫరా చేయొచ్చని భట్టి అన్నారు. థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక విద్యుదుత్పత్తిని ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో సౌర విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.

**ఉమ్మడిగా ప్లాంట్ల ఏర్పాటుకు కలిసిరండి..**

కంపెనీ తయారు చేస్తున్న 'బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం'బ్యాటరీల తయారీ విభాగాన్ని భట్టి విక్రమార్క పరిశీలించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్లు పగటిపూట ఉత్పత్తి చేసే విద్యుత్‌లో మిగులు విద్యుత్‌ను నిల్వ చేయడానికి ఈ బ్యాటరీలను ఉత్పత్తి చేస్తున్నారు. సింగరేణి ఏర్పాటు చేసిన 245 మెగావాట్ల సామర్థ్యంగల సోలార్ ప్లాంట్లతోపాటు త్వరలో ఏర్పాటు చేయనున్న మరో వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు ఈ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని భట్టి అన్నారు. తెలంగాణలో గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం ప్లాంట్లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేసేందుకు తమతో కలిసి రావాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. దీనిపై యమానాషీ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఉన్నత స్థాయిలో చర్చించి నిర్ణయిస్తామన్నారు. ఈ పర్యటనలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొన్నారు.

# నల్లగొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

పడుతుంటే.. కేసీఆర్ కుటుంబసభ్యులు రాక్షసానందం పొందుతున్నారు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ. రజాకార్లు, సీమాంధ్రులతో పోరాడినట్టే మూసీ వ్యతిరేకులతో పోరాడాల్సి వస్తోంది. ఈసారి అసెంబ్లీకి కేసీఆర్ వస్తే నల్లగొండ సమస్యలపై నిలదీస్తాం. మూసీ ప్రక్షాళన పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, కాంగ్రెస్ శాసన సభ్యుడిని చైర్మన్ చేసిన కేసీఆర్ ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. నేను రెండు దశాబ్దాలుగా ఫ్లోరైడ్, మూసీ శుద్ధీకరణ మీద పోరాటం చేస్తున్నా. ప్రధానితోపాటు కేంద్రంలో ఎందరో మంత్రులను కలిసి మూసీ శుద్ధీకరణకు నిధులు కేటాయించాలని వినతులు ఇచ్చా. వారు మూసీ బాధితులను తెలంగాణభవన్‌కు పిలిపించుకొని జనతా గ్యారేజీ అని సోషల్ మీడియాలో తిప్పుకుంటున్నారు. మీది జనతా గ్యారేజ్ కాదు.. జనాన్ని ముంచే గ్యారేజీ, జనాల్ని వంచించే గ్యారేజీ.. అందుకే మీ కారు గ్యారేజీకి పరిమితమైంది'అని ఆరోపించారు. 'నల్లగొండ ఫ్లోరైడ్ కష్టం చెప్పుకుంటే తీరేది కాదు..ఇక్కడ భూగర్భ జలాలను కాకుండా భూఉపరితలంపై ప్రవహించే జలాలను మాత్రమే శుద్ధి చేసి వాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర జలశక్తి సంస్థ చెప్పింది. కానీ గత ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదు. ఇది అత్యంత బాధాకరం. ఉమ్మడి ఏపీలోనే తెలంగాణ నిర్లక్ష్యానికి గురైందని ఉద్యమం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంటే.. ఈ పదేళ్లలోనూ నల్లగొండకు తీరని అన్యాయం జరిగింది. మూసీ పరీవాహక ప్రాంత పరిధిలో వివిధ కంపెనీలు రసాయన వ్యర్థాలను వదిలిపెడుతుండటంతో నది అంతా కాలుష్యంగా మారి నల్లగొండ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది'అని కోమటిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ శుద్ధిపేరు చెప్పి రూ.వెయ్యి కోట్లు మింగిన బీఆర్ఎస్ ఇప్పుడు నీతులు చెబుతోందని కోమటిరెడ్డి విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులలో ఒకరు మూసీనది ఒడ్డున నెల రోజుల పాటు నివాసం ఉంటే.. ఆ బాధ ఏంటో తెలుస్తుందన్నారు. మూసీ కాలకూట విషం మీద వాస్తవాలు కావాలనుకుంటే.. సీఎం కేసీఆర్‌కు ఓఎస్డీగా పనిచేసిన ప్రియాంక వర్గీస్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఆమె ఇటీవల మూసీపై పీహెచ్‌డీ చేసిందన్నారు. మూసీ అంటే.. ఒకప్పుడు రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు జీవనాడి, కానీ ఇప్పుడు మూసీ అంటే ఓ విషమని చెప్పారు. మూసీ ప్రక్షాళనకు కమిటీ వేస్తామని, అందులో బీఆర్ఎస్ నేతలకు కూడా చోటు కల్పిస్తామన్నారు. ఎస్టీపీలు కట్టామని ప్రచారం చేస్తున్నారు.. కానీ కేవలం ప్రతిపాదనలు మాత్రమే తయారు చేసి కాలక్షేపం చేశారని చెప్పారు. హరీశ్‌రావు మళ్లీ రెచ్చగొట్టే పనులకు దిగుతున్నాడని ఆరోపించారు.

# 43 లక్షల మందిలో 40 మందికి అవకాశమిచ్చాం

## కార్పొరేషన్ చైర్మన్లకు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ క్లాస్

**హైదరాబాద్:** 'రాష్ట్రంలో 43 లక్షల మందికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలున్నాయి. అందులో కార్పొరేషన్ చైర్మన్లుగా 40 మందికి అవకాశమిచ్చాం. సామాజిక, ప్రాంతీయ సమీకరణలతో పాటు సీనియారిటీ, శ్రమ ఆధారంగా అనేక వడపోతల తర్వాత మీకు చైర్మన్ పదవులొచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరంతా బాగా పనిచేశారు. మీలో ఎంపీలు, ఎమ్మెల్యేలు కావాల్సిన వారు కూడా ఉన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కాస్త విశ్రాంతి తీసుకుంటున్నట్టు కనిపిస్తోంది. మీరు ఎలా పనిచేస్తున్నారో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి. పార్టీ కోసం మీరేం చేస్తున్నారన్న సమాచారం ఎప్పటికప్పుడు మాకు వస్తోంది. పనిచేయకపోతే భవిష్యత్‌లో మీరే నష్టపోతారు.'అని టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. 10 మంది చైర్మన్లు మాత్రమే చురుగ్గా పార్టీ కోసం పనిచేస్తున్నారని, సీఎం, మంత్రులు రోజుకు 18 గంటల పాటు విశ్రాంతి లేకుండా పనిచేస్తుంటే మీరెంతసేపు పనిచేస్తున్నారంటూ మంగళవారం గాంధీభవన్‌లో రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల చైర్మన్లతో జరిగిన సమావేశంలో ఆయన క్లాస్ తీసుకున్నారు.

# మూసీపై నిర్ణయాలన్నీ భారాస హయాంలోనే

మొదటి పేజీ తరువాయి

ప్రవర్తిస్తున్నారు. అసలు మూసీ నదిని శుభ్రం చేయాలని ఎవరు అడిగారని కూడా ప్రశ్నిస్తున్నారు? కాళేశ్వరం, మల్లన్నసాగర్ భూనిర్వాసితుల విషయంలో అప్పటి భారాస ప్రభుత్వం కనీసం కనికరం కూడా చూపించలేదు. ఈ విషయం అందరికీ తెలుసు. 2013 నాటి భూనిర్వాసిత చట్టం పక్కనపెట్టి కొత్త జీవో తెస్తామంటే.. హైకోర్టు మొట్టికాయలు వేసిందన్న విషయం భారాస నాయకులు మర్చిపోవద్దు" అని శ్రీధర్‌బాబు మండిపడ్డారు.

**అన్ని విధాలా ఆదుకుంటాం:** "భారాస నాయకులు.. ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. బురద చల్లే ప్రయత్నాలు చేస్తే మాత్రం సహించం. మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వడంతోపాటు పిల్లలకు గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇప్పిస్తాం. స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు అందిస్తాం. దీనికి సంబంధించి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. నిర్వాసితులతో సమన్వయానికి కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లను నియమిస్తున్నాం. నది ఒడ్డున ఉన్న కట్టడాల విషయంలో భూనిర్వాసిత చట్టం ప్రకారం నడుచుకుంటాం" అని స్పష్టం చేశారు.

**అడ్డగోలు అనుమతులను పరిశీలిస్తున్నాం**

హైడ్రాతో పేదవారికి ఇబ్బంది లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. "ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తున్న విషయాలను దాచిపెట్టి.. ఇళ్లు అమ్మిన అంశాల్ని, అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన విషయాలను పరిశీలిస్తున్నాం. ఏ పరిస్థితుల్లో ఇలా చేశారు? అందుకు కారకులు ఎవరు? ఎవరు ఒత్తిడి తెచ్చారు? అనే వాటిని సమీక్షించి ప్రక్షాళన



చేస్తాం. రుణాలు తీసుకొని ఇళ్లు కొన్న వారి విషయంలో ఏమి చేయాలన్న దాన్ని పరిశీలిస్తున్నాం. హైడ్రా, మూసీ నిర్వాసితుల అనుమానాల నివృత్తికి సంబంధిత కలెక్టరేట్లలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఆక్రమణల తొలగింపులో పొరపాట్లు చేస్తే.. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

**రాష్ట్రంలో పెట్టుబడులకు స్వీడిష్ లైఫ్ సైన్సెస్ ఆసక్తి**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి స్వీడిష్ లైఫ్ సైన్సెస్ ఆసక్తి కనబర్చింది. మంత్రి శ్రీధర్‌బాబుతో మంగళవారం సచివాలయంలో పలువురు ప్రతినిధులు భేటీ అయ్యారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ.. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందని, భవిష్యత్తులో మరింత కీలకంగా ఎదగనుందని మంత్రి పేర్కొన్నారు. జినోమ్ వ్యాలీ విస్తరణ, లైఫ్‌సైన్సెస్ వర్సిటీ స్థాపన, నూతన పరిశోధన రంగాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వ ఆసక్తిని ఆయన వారికి వివరించారు. "ప్రపంచస్థాయి పోటీని ఎదుర్కొనే సమున్నత లక్ష్యంతో పరిశ్రమలకు తగిన అనుకూల వాతావరణాన్ని సృష్టించాం. ఇది ఆధునిక పరిశోధన, తయారీ, నెక్ట్స్ జనరేషన్ ఆరోగ్య సేవలకు మార్గం సుగమం చేస్తోంది. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించండి. పరస్పర అభివృద్ధి, ఇన్నోవేషన్ కోసం ప్రభుత్వంతో సహకరించాలి" అని మంత్రి వారిని ఆహ్వానించారు.

**మహిళలకు.. మినీ పారిశ్రామిక పార్కులు**

రాష్ట్రంలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో స్వయం సహాయక బృందాల మహిళల కోసం ఏర్పాటు చేయనున్న మినీ పారిశ్రామిక పార్కులకు స్థలాల సేకరణ ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. "ఒక్కో పార్కుకు 2 నుంచి 3 ఎకరాల స్థలం ఉండేలా చూడాలి. భవనాలు నిర్మించి 30 నుంచి 50 స్వయం సహాయక బృందాలకు ప్లగ్ అండ్ ప్లే రీతిలో కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలి. వారు తయారుచేసే ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకెళ్లడానికి అవసరమైతే.. ఒక సప్లయ్ చెయిన్ కన్సల్టెంటును పరిశ్రమల శాఖ నియమించాలి. పొదుపు సంఘాల మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న 64 లక్షల స్వయం సహాయక బృందాల సభ్యుల సంఖ్యను 75 లక్షలకు పెంచేందుకు మార్గదర్శకాలు రూపొందించాలి" అని శ్రీధర్‌బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించనున్న బయో ఏషియా-2025 సదస్సు లోగోను మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో హైటెక్స్‌లో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సులో 50 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు.

# పకడ్బందీగా హెల్త్ ప్రొఫైల్

మొదటి పేజీ తరువాయి

అని మంత్రి వివరించారు.

**ఎల్ఆర్ఎస్‌పై కలెక్టర్ల నిర్లక్ష్యం తగదు**

'నాలుగేళ్ల నుంచి లక్షల మంది లే అవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్)కు ఎదురు చూస్తున్నా.. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ చురుగ్గా సాగడం లేదు. కలెక్టర్లు ఉదాసీనంగా ఉండడం సరికాదు. వెంటనే దృష్టి సారించాలి' అని పొంగులేటి పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులుంటే పదుల సంఖ్యలో మాత్రమే పరిష్కరించారంటూ కలెక్టర్ల తీరుపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)ల పరిధి పెంపు, కొత్త యూడీఏల ఏర్పాటు ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లకు దసరాలోపు లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి గృహాలు అప్పగించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఇందుకోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చైర్మన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా కమిటీలను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు**

'ఈ వానాకాలం నుంచే 35 సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నాం. ధాన్యం కొనుగోళ్లకు 7144 కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. సన్న, దొడ్డు రకాలకు వేర్వేరుగా ఏర్పాటు చేస్తాం. వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మతులు పూర్తి కావాలి. పాఠశాలలు, ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాధాన్యమివ్వాలి' అని మంత్రి పొంగులేటి కలెక్టర్లను ఆదేశించారు.

# చీఫ్ ఆదేశాలతో పనిచేశానంటే సరిపోదు

మొదటి పేజీ తరువాయి

పిటిషనర్‌కు బెయిల్ ఇవ్వలేం" అంటూ హైకోర్టు స్పష్టంచేసింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో నాలుగో నిందితుడైన మేకల తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ జువ్వాడి శ్రీదేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వి.సురేందర్‌రావు వాదనలు వినిపిస్తూ... "ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ చెప్పిన విధులనే నిర్వహించారు. అరెస్టు సమయంలో సంబంధిత పత్రాలను ఇవ్వలేదు. ప్రభుత్వ ఉద్యోగిగా విచారణకు సహకరిస్తారు. బెయిల్ మంజూరు చేయండి" అని కోరారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. "మావోయిస్టుల సమాచారానికి బదులు రాజకీయ నాయకులు, సామాన్యు లు, న్యాయమూర్తుల సమాచారాన్ని సేకరించాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఆ సమాచారాన్ని గత ప్రభుత్వం ఎన్నికలకు వినియోగించుకుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక, మరో పార్టీకి చెందిన ప్రభుత్వం అధికారం చేపట్టకముందే హార్డ్‌డిస్క్‌లను, కంప్యూటర్ల సిస్టంలను ధ్వంసం చేసి, మూసీలో పడేశారు. అమెరికాలో ఉన్న ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావును రప్పించేందుకు రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేశాం. మరో నిందితుడు శ్రవణ్‌రావు కూడా పరారీలో ఉన్నారు. నిందితుల కాల్‌డేటాపై ఎఫ్ఎస్ఎల్ నివేదిక అందింది. దాని ఆధారంగా దర్యాప్తు కొనసాగించి, అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంది" అని వివరించారు. తర్వాత న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ... 'ప్రాసిక్యూషన్ సమర్పించిన సమాచారాన్ని పరిశీలిస్తే పలువురి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించినట్లు ప్రాథమిక ఆధారాలున్నాయన్నారు. దర్యాప్తు కొనసాగించాల్సి ఉందని, ఈ దశలో బెయిల్ మంజూరు చేయలేమంటూ తిరుపతన్న పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఓటు వేయనందుకే కూల్చివేతలు

మొదటి పేజీ తరువాయి

పార్టీ చూస్తూ ఉరుకోద న్నారు. మంగళవారం నగర ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేటర్లతో కల సి అంబర్‌పేట నియోజకవర్గంలోని మూసీ పరీ వాహక ప్రాంతంలో ఆయన పర్యటించారు. గోల్నా క డివిజన్‌లోని న్యూ తులసీరామ్‌నగర్, లంకబస్తీ లు, అంబేడ్కర్‌నగర్ ప్రాంత బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

**భయపెడుతున్నారు:** 'తమ ప్రభుత్వ హయాంలో కూడా మూసీ సుందరీకరణకు ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి దానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి స్యుధీర్‌రెడ్డిని చైర్మన్‌గా నియమించాం. మూసీ అభివృద్ధికి కసరత్తు చేసి నివేదిక తయారు చేశాం. కానీ ఇది అమలు చేస్తే మెజార్టీ ప్రజలు నష్టపోతారనే విషయాన్ని అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాం. పేదలకు నష్టం వాటిల్లే అభివృద్ధి మనకు వద్దని ఆయన చెప్పడంతో విరమించుకున్నాం. బతుకమ్మ, దసరా పండుగ సంబురం లేకుండా కూల్చివేతలతో పేదలను సీఎం భయపెడుతున్నారు' అని కేటీఆర్ మండిపడ్డారు. పేదల గూళ్లను తొలగించి మాల్స్ కట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 50 కిలోమీటర్ల మూసీ నది అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లతో అంచనాలు రూపొందించడం ఎవరి జేబులు నింపడానికని ప్రశ్నించారు.

**కిషన్‌రెడ్డి ఎక్కడికి పోయిండు..:** ఎంపీగా ఓట్లు వేయించుకున్న కిషన్‌రెడ్డి పేదలు భయాందోళనకు గురవుతుంటే ఎక్కడికి పోయిండని కేటీఆర్ నిలదీశారు. అంబర్‌పేట పేదల ఓట్ల తో ఎంపీ అయి పదవులు అనుభవిస్తున్న కిషన్‌రెడ్డి కి, పేదల ఇళ్లు కూలుస్తామంటే భరోసా ఇవ్వాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, మాగంటి గోపీనాథ్, దేవిరెడ్డి స్యుధీర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్, నేతలు బాల్క సుమన్, గంద్ర వెంకటరమణారెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్, చెరుకు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కాన్వాయ్ అడ్డగింతతో ఉద్రిక్తత**

**నల్లకుంట:** బీఆర్ఎస్ సోషల్ మీడియాలో తనను కించపరుస్తూ ఇష్టానుసారంగా పోస్టు లు పెడుతున్నారంటూ మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో.. గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోతా రోహిత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు విద్యానగర్ హిందీ మహావిద్యాలయ చౌరస్తా వద్ద కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు.

# హైడ్రాకు ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

దఖలుపడ్డాయి. ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేసే క్రమంలో ఇటీవల ప్రభుత్వం పలువురు ఉన్నతాధికారులు, సిబ్బందిని నియమించిన సంగతి తెలిసిందే.

**ఇవీ అధికారాలు..**

ఆక్రమణలను పరిశీలించడం, నోటీసులివ్వడం, ప్రభుత్వ స్థలాల్లోని ఆక్రమణల తొలగింపు అధికారం కల్పించే జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 374బీని ఆర్డినెన్స్‌లో చేర్చారు. అనధికారిక ప్రకటనలకు జరిమానాలు విధించే అధికారం కూడా హైడ్రాకు బదిలీ అయింది. పురపాలక చట్టం-2019 ప్రకారం సంబంధిత కార్పొరేషన్, మున్సిపాలిటీ కమిషనర్‌కు ఉన్న అధికారాలు, బీపాస్ చట్టం-2020 ప్రకారం జోనల్ కమిషనర్ నేతృత్వంలోని జోనల్ టాస్క్‌ఫోర్స్, కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా టాస్క్‌ఫోర్స్‌కు ఉన్న అధికారాలు హైడ్రాకు ఇచ్చారు.(హెచ్ఎండీఏ చట్టం-2008లోని పలు సెక్షన్ల కింద కమిషనర్‌కు ఉన్న అధికారం, తెలంగాణ భూ ఆదాయ చట్టంలోని సెక్షన్ 1317ఎఫ్ ప్రకారం ఆక్రమణల తొలగింపు, ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు ఉన్న అధికారాలు, ఇవే అంశాలకు సంబంధించి తెలంగాణ నీటిపారుదల చట్టంలోని అధికారాలు, జీవో ఎం.ఎస్-67 ద్వారా 2002లో యూడీఏ/ఎగ్జిక్యూటివ్ అధికారికి ఇచ్చిన అధికారాలను హైడ్రాకు కట్టబెట్టారు. భూ ఆక్రమణ చట్టం-1905లోని పలు సెక్షన్ల కింద జిల్లా కలెక్టర్, తహసీల్దార్, డీటీకి ఉన్న అధికారాలు, వాల్టా చట్టం-2002, తెలంగాణ బిల్డింగ్ రూల్స్, తెలంగాణ ఫైర్ సర్వీసెస్ చట్టంలోని పలు అధికారాలను కూడా హైడ్రాకు వర్తింపజేశారు. నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జాప్యానికి తావు లేకుండా హైడ్రా కొత్త అధికారాలతో స్వయంగా చర్యలను సకాలంలో తీసుకోగలుగుతుంది.

# రూ.31 వేల కోట్ల రుణమాఫీ పూర్తిచేస్తాం

## భాజపాలో కుర్చీల కొట్లాట: మంత్రి తుమ్మల

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులను రుణ విముక్తులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇంతవరకు రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, మరో రూ.13 వేల కోట్లను సైతం జమచేసి.. మొత్తంగా రూ.31 వేల కోట్ల రుణమాఫీపై మాట నిలబెట్టుకుంటామన్నారు. మంగళవారం సచివాలయంలో విప్ లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి విలేకరులతో మాట్లాడారు. "భాజపా నేతలు లేని సమస్యలను ఉన్నట్లు భ్రమిస్తున్నారు. తమ ఊహలను ప్రజలు, రైతులకు చెప్పి ఆందోళనకు గురిచేయాలన్నవారి ప్రయత్నం విఫలమైంది. రాజకీయ లబ్ధి కోసం రైతులను పావులుగా వాడుకుంటున్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం కుర్చీల కొట్లాట నడుస్తోంది. మీరు ఎవరినైనా పెట్టుకోండి.. నన్ను విమర్శిస్తే ఊరుకునేది లేదు. నేను ఎక్కడ ఉంటే అక్కడ మంత్రిని అవుతాను. రైతులను ఆదుకుంటున్న మా ప్రభుత్వానికి భాజపా సహకరించకపోగా విమర్శలు చేస్తోంది" అని తుమ్మల ధ్వజమెత్తారు.

**ఆయిల్‌పామ్ రైతులకు లబ్ధి..:** తన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని పెంచడంతో ఆయిల్‌పామ్ గెలల ధర టన్నుకు రూ.14,392 నుంచి రూ.17,043కి పెరిగిందని మంత్రి తుమ్మల తెలిపారు. దీంతో రాష్ట్ర రైతులకు ఈ నెలలో అదనంగా రూ.12 కోట్ల లబ్ధి చేకూరనుందన్నారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో గెలల ధర తగ్గి రైతులు నిరాశపడటమే కాకుండా, కొత్తగా సాగు చేయాలనుకున్నవారిపైనా ప్రతికూల ప్రభావం చూపించిందన్నారు. దీనిపై తాను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను స్వయంగా కలిసి విన్నవించానని.. సెప్టెంబరు 13న ముడి పామాయిల్ దిగుమతిపై సుంకాన్ని పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

# మీ ఇళ్లు ఎవరు కూల్చరు నాది గ్యారెంటీ: మధుయాష్కీ గౌడ్

**పిల్లాపాపలతో ప్రశాంతంగా నిద్రపోండి**

**మీ ఇంటిపై ఒక్క గడ్డపార పడదు**

**మీ ఇంటి మీదికి ఒక ప్రొక్లైనర్ రాదు**

**మూసి సమీప నివాసులతో మధుయాష్కీగౌడ్**

**కొత్తపేట, చైతన్యపురి డివిజన్ లలో ప్రజలతో కలిసి మాట్లాడిన మధు యాష్కీ గౌడ్**

**ప్రభుత్వం అన్యాయంగా ఇల్లు కూలగొడితే మీ సోదరుడిగా, న్యాయవాదిగా పైసా ఖర్చు భారం పడకుండా కోర్టులో కేసు వేసి న్యాయం చేస్తా.**

**మీరే మమ్మల్ని కాపాడాలి**

**మధు యాష్కీ గౌడ్‌తో మూసి నిర్వాసితుల వేడుకోలు**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఇంటిని అక్రమంగా కూల్చదు పిల్లాపాపలతో నిశ్చింతంగా నిద్రపోండి. నాది గ్యారెంటీ అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మూసి సమీప కాలనీల ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే పేదలకు ఇళ్లు ఇచ్చే ప్రభుత్వమని, ఎవరి ఇల్లు కూలగొట్టదు అని పేర్కొన్నారు. మీ ఇళ్ల పైకి ఒక్క గడ్డపార రాదని, ఒక ప్రోక్లనర్ కూడా రాకుండా చూసే బాధ్యత నాది అని పేర్కొన్నారు.

మూసీ సుందరీకరణ లో భాగంగా సమీప కాలనీల లోని ఇళ్లు కూలగొడతారని, మార్కింగులు ఇచ్చారని ప్రజలు గందరగోళానికి గురవుతున్న నేపథ్యంలో మధుయాష్కిగౌడ్ మంగళవారం కొత్తపేట , చైతన్యపురి డివిజన్లో పర్యటించారు. మూసి సమీప ఇళ్ళ నివాసులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఎవరు ఇళ్లు కూలగొట్టరని తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మీరే మా ఇళ్లను కాపాడాలి. అప్పులు చేసి , పుస్తెలతాళ్ళు కుదువపెట్టి ఇళ్లు కొన్నామని మహిళలు కన్నీరు పెట్టి మధుయాష్కీగౌడ్ కి తమ ఆందోళనను వెలిబుచ్చారు.

స్పందించిన మధుయాష్కి గౌడ్... కాంగ్రెస్ ప్రభుత్వానికి అధిష్టానం ఉందని, ఒకవేళ అన్యాయంగా ప్రజల ఇళ్లు కులగొడితే అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. తాను కూడా అధిష్టానం దృష్టికి తీసుకుపోయే స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తన స్వార్థం కోసం మూసి సుందరీకరణ చేపట్టడం లేదన్నారు. మూసిలో ప్రవహించే మురుగునీరు వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఐదు టీఎంసీల గోదావరి నీటిని ప్రవహింపజేసి మురుగు కంపు తొలగించి, మంచినీటిని ప్రవహింప చేయాలన్న సంకల్పం ప్రభుత్వానికి ఉందన్నారు.మూసి సమీప నివాసులు ఎవరు ఆందోళన చెందవద్దని , ప్రభుత్వం అన్యాయంగా ముందు వెళితే ఆపటానికి కోర్టులు ఉన్నాయన్నారు. ఒక న్యాయవాదిగా తాను ప్రజలపై పైసా ఖర్చు భారం పడకుండా కోర్టులో కేసు వేసి ప్రజల ఇళ్లను కాపాడుతానని పేర్కొన్నారు.

మూసికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ నిర్ణయించేందుకు అధికారుల దగ్గర ఒక ప్రాతిపదికన లేదని పేర్కొన్నారు. ఏ సంవత్సరం నుంచి మూసి హద్దులు పరిగణలోకి తీసుకుంటున్నారో చెప్పటం లేదన్నారు. కొందరి అధికారుల అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారన్నారు..

నోటీసులు ఇవ్వకుండా, ప్రజల అంగీకారం లేకుండా ఏ ఇల్లు కూలదన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఇళ్ళు కూల్చాలి అంటే.. యూపీఏ హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువకు నాలుగింతల నష్టపరిహారం చెల్లించాల్సిందేనని పేర్కొన్నారు.

మూసికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి సుందరీకరణ కూడా చేయవచ్చని పేర్కొన్నారు. నదికి ఇళ్లు ఉన్న వైపు కాకుండా.. పొలాలు ఉన్న వైపు ఎక్కువ స్థలాన్ని సేకరించి సుందరీకరణ చేయవచ్చు అని సూచించారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు మూసి పరివాహక ప్రాంతం తో పాటు చెరువులు, కుంటలను కబ్జా చేసి అక్రమంగా సంపాదించారన్నారు. వారే ఈరోజు ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని , ప్రజల వద్దకు వచ్చి నీతి మాటలు మాట్లాడుతున్నారని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు.

అక్రమార్కులను వదిలిపెట్టేది లేదని, అక్రమాలకు పాల్పడ్డ అధికారులు, కబ్జా రాయుళ్లు, బిల్డర్ల పై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్, సీనియర్ నేత ఎస్వీ కృష్ణ ప్రసాద్, లింగాల కిషోర్ గౌడ్, శశిధర్ రెడ్డి, రజిని రావు తదితరులున్నారు.

## అత్యాచారాలకు పాల్పడుతున్న మానవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలి: కరగట్ల రమాకాంత్



సికింద్రాబాద్, అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో అత్యాచారాలకు పాల్పడుతున్న మావవ మృగాలను బహిరంగంగా ఉరితీయాలని రాష్ట్రీయ సమాజపక్ష పార్టీ (ఆర్.ఎస్.పి) రాష్ట్ర అధ్యక్షుడు కరగట్ల రమాకాంత్ డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆర్.ఎస్.పి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ గురువన్నపేట గ్రామంలోని కురుమ గొర్ల కాపార్ల సామాజిక వర్గానికి చెందిన ఏడవ తరగతి చదువుతున్న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ షరీఫ్ (20) ను ఉరితీయాలని ఉరితీయాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ బాదిత కుటుంబానికి ఆర్.ఎస్.పి అండగా ఉండి పోరాడుతుందని చెప్పారు. గురువన్నపేట లో జరిగిన ఘటన సమాజం తలదించుకునే చర్యగా పేర్కొన్నారు. నిత్యం సమాజంలో మానవ మృగాలు ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలకి పాల్పడుతున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత జాగ్రత్త వహించాలని సూచించారు. గురువన్న పేట ఘటనలు మళ్లీ ఎక్కడ పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకుడు కొంగల పాండు, పర్వతాలు, చిగుర్ల గట్టన్న, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దుల నుంచి యువత నైతిక విలువలు నేర్చుకోవాలి

**ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్**



సికింద్రాబాద్, అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): వృద్ధుల నుంచి యువత నైతిక విలువలు నేర్చుకొని పదిమందికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ సూచించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మెట్టుగూడ డివిజన్ పరిధిలోని మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్లో హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయేష్ రంజన్

ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వృద్ధుల నుంచి యువకులు విలువైన అనుభవాలు, ఆలోచనలు స్వీకరించాలన్నారు. అనుభవజ్ఞ్యతతో కూడిన ఆలోచనలు విలువైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతాయి అన్నారు. నేటి సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ తగ్గిపోయిందన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే తరాలకు మన గత చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే అవకాశాలు లేకుండా పోతాయి అన్నారు. ప్రతి ఒక్కరు కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తూ, వృద్ధులకు మరింత అనుకూలమైన వాతావరణాన్ని, మరింత సానుభూతితో కూడిన సమాజాన్ని సృష్టించేందుకు వివిధ భాగస్వాములతో కలిసి పని చేసేందుకు సిద్ధమవ్వాలి అని హెల్ప్‌ఏజ్ ఇండియా సీఈఓ రోహిత్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెర్ప్ సీఈవో దివ్య , హెల్ప్‌ఏజ్ ఇండియా టెరిటరీ హెడ్ యతేంద్ర యాదవ్, సీనియర్ మేనేజర్ వి.సుభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, అక్టోబర్ 1(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండలోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదం లో ఉన్న వారి కుటుంబాన్నీ మంత్రి ఉత్తమ్ కుమార్ నివాసం లో తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి వారి కుటుంబ సభ్యులను పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ, దసరా పండుగలు

**కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి అక్టోబర్1(వాయిస్ టుడే) కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ, దసరా పండుగ శు భాకాంక్షలను నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద పండుగ అయిన బతుకమ్మ, దసరా ఉత్సవాలు ముందుగా మొట్టమొదటిగా మన కూకట్పల్లిలో ప్రారంభం కావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర మొత్తంలో కూకట్పల్లిలోని గొప్పగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడంలో కూకట్పల్లి మహిళలు ముందుంటారన్నారు పండగ ఉత్సవాలకు ఎలాంటి లోటు లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బందిని రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో ఈ పది రోజులు పాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## పేద ప్రజల జోలికి వస్తే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టినగతే కాంగ్రెస్ ప్రభుత్వానికి గతే పడుతుంది

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్‌పల్లి, అక్టోబర్ 1(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో హైడ్రా విషయంలో ప్రజలు తిరగబడితే బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే ప్రభుత్వానికి పడుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ హైడ్రా న్యాయ స్థానాల నిర్ణయాలను, చట్టాలను సైతం గౌరవించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ పేద ప్రజల జోలికి వస్తే సహించేదిలేదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిధిలోని బోయిన్ చెరువును మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరిజన బస్తీకి చెందిన పేద ప్రజలు తమ నివాసాలను కూల్చివేస్తారన్న భయాందోళన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చెరువుల పూర్తి సమగ్ర సమాచారాన్ని తనకు అధికారులు అందజేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయ నాయకుల పై ఘాటైన విమర్శలు చేశారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ భయపడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్, నరేందర్ గౌడ్, ఇర్ఫాన్, మక్కల నర్సింగ్ రా వు, ఇజాజ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం గౌరవ సలహాదారుగా వర్కాల సూర్యనారాయణ

**పద్మశాలీయుల సమస్యల పరిష్కారానికి కృషి: వర్కాల సూర్యనారాయణ**



ఎల్బీనగర్, వాయిస్ టుడే:- శ్రీశైలం క్షేత్రంలోని అఖిల భారత భక్త మార్కండేయ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులుగా కొనసాగుతున్న వర్కాల సూర్యనారాయణను తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం గౌరవ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వర్కాల సూర్యనారాయణ మాట్లాడుతూ పద్మశాలీయుల సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అదే పద్మ బ్రాహ్మణ పురోహితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా పాటుపడతానని హామీనిచ్చారు. తన నియామకానికి సహకరించిన కమిటీ సభ్యులకు వర్కాల సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



అంబర్ పేట:- సెప్టెంబర్ 01బీ( వాయిస్ టూ డే): బాగ్ అంబర్పేట్ చెంచు బస్తీలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరిచరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిర%శీ%లో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ పాల్గొని పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ లో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్న పార్టీ బిజెపి అని తెలిపారు. పేద ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్యమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని కృష్ణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి డాక్టర్లు తగు సూచనలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ పుట్ట పాండురంగయ్య, చుక్కా జగన్ ,కృష్ణ గౌడ్,గోవర్ధన్ రెడ్డి ,హరి, రాజేందర్, ప్రవీణ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



## కులం పేరుతో ద్వేషించిన ఎస్ గోపి నాయకుడుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

కూకట్ పల్లి అక్టోబర్ (1 వాయిస్ టుడే) కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మియాపూర్ కి చెందిన ఎస్ గోపి ఓ పార్టీ నాయకుడు పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారు... ఐ శైలజ (ఎస్సీ మహిళ) రామ్ నగర్కు చెందిన మహిళ ఎస్ గోపి అనే వ్యక్తి దగ్గర భూమి కొనుగోలు చేసింది పొజిషన్ ఇయ్యకుండా ఆమెపై దౌర్జన్యం చేసి మహిళపై కులం పేరుతో ద్వేషించి రాడ్‌తో తనపై దాడి చేయడానికి ప్రయత్నించాడని తన ప్రాణాలు కాపాడుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాది ఇచ్చిన ఓ శైలజ . కెపిహెచ్బి పోలీసులు తమకు న్యాయం చేసి గోపి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని తెలిపారు..



## ఎస్సీ ఎస్టీ పేద వర్గాలకు విద్యను మరింత చేరువ చేయాలి

**విద్యాహక్కు చట్టాన్ని అమలు పరచాలి: శరత్ నాయక్**

సికింద్రాబాద్, అక్టోబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ ఎస్టీ పేద వర్గాలకు విద్యను మరింత చేరువ చేయాలని, రాష్ట్రంలో తక్షణమే విద్యా హక్కు చట్టాన్ని అమలుపరచాలని గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం గిరిజన శక్తి ఆధ్వర్యంలో నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం అమలు చేయకుండా రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్స్, కళాశాల యాజమాన్యాలు విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ఫీజుల దోపిడీని అరికట్టే విధంగా కేంద్ర ఎస్టీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్, గిరిజన జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్లు రాంబాబు నాయక్, జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరిసతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం



కూకట్ పల్లి : అక్టోబర్ 1(వాయిస్ టుడే) రాష్ట్ర దేవాదాశాఖ మంత్రివర్యులు కొండా సురేఖ పై బిఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అక్కడికి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్, టి. హరీష్ రావుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి తో పాటు మహిళా నేతలు మాట్లాడుతూ తెలంగాణ బీసీ ఆడబిడ్డ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ కు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మెడలో దండ వేశాడని కళ్యాణ్ లక్ష్మి డబ్బులు ఇచ్చారా అని ఎగతాళి చేసి అవమానించిన కేటీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మల దహన సంస్కారం చేసినట్లు తెలిపారు. అంతేగాక వారికి ప్రజలు రాజకీయ గోరికట్టిన బుద్ధి రాలేదని, అందుకే వారికి రాజకీయ సంతాపం తెలిపినట్లు తెలిపారు. తెలంగాణ బడుగు బలహీనవర్గాల జరిగిన మహిళా అవమానానికి మహిళలు టిఆర్ఎస్ నేతలను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కెసిఆర్, హరీష్ రావు కేటీఆర్లు బడుగు బలహీన వర్గాల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరించారు. మహిళల గురించి బలుపు మాటలు మాట్లాడి ఓడిపోవడం జరిగింది ఓడిపోయిన సిగ్గు శరం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర, రేష్మ 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, లక్ష్మీనారాయణ, నల్లికాంత్, రాజ ముదిరాజ్, శ్రీకాంత్ గుప్తా, శ్రీధర్ చారి, సోను, సతీష్, మహిళా డివిజన్ నాయకురాలు సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, మారుతి, యమునా,సుందరి, విజయలక్ష్మి, మమత, రమ్య, మరి మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు



కూకట్‌పల్లి, అక్టోబర్1(వాయిస్ టుడే) బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులకు ఇష్టమైన పండగ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సతీమణి వద్దేపల్లి యామిని అన్నారు. మంగళవారం కూకట్ పల్లిలో లో బతుకమ్మ వేడుకలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక అన్నారు.బతుకమ్మ అంటే పూల పండుగ అని, కలిపి తెలంగాణలో దశాబ్దాలుగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. బతుకమ్మ సంబరాలు తెలంగాణ పండగల్లో పెద్దపీట వేస్తాయని తెలిపారు.

## కాంగ్రెస్ నేత నీలం మధును ఘనంగా సన్మానించిన ముదిరాజ్ సంఘం నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ, అక్టోబర్ 01: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన యువ నాయకుడు నీలం మధు ముదిరాజ్ ను వేములవాడ ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన నీలం మధు పట్టణంలోని ముదిరాజ్ సంఘం నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మధును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. రాజకీయ రంగంలో మధు లాంటి ప్రజా నాయకులు గొప్ప పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తదనంతరం మధు మాట్లాడుతూ రాజన్న దైవ దర్శనానికి వచ్చిన తనను ముదిరాజ్ కుల బంధవులు ఘనంగా సన్మానించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చిక్కుడు మల్లేశం, యువ నాయకులు కర్ణల అనిల్ కుమార్, పిల్లి సిధార్థ (చంటి ), రేగుల శ్రీధర్, బోడిగే నర్సయ్య, బోడిగే శేఖర్, బోడిగే కనకయ్య,లిక్కిడి జితేందర్,ఉప్పుల కిషన్, బోడిగే జనార్ధన్, గోనెలా ప్రభాకర్, పోలు నగేష్, బోడిగే రాజు,బోడిగే దివ్యకాంత్ లతో పాటు పెద్ద ఎత్తున ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

## ఎదురుగట్ల గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ రూరల్ అక్టోబర్ 01: వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, ఉప అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పొన్నం నాగేందర్, పొన్నం కిషన్, పొన్నం పర్శరములు, పొన్నం చిన్న లచ్చయ్య, పొన్నం చిన్న తిరుపతి, బుర్ర సత్తయ్య, పొన్నం చిన్న మల్లేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ మా ఈ కార్యవర్గాన్ని ఎన్నుకున్న గౌడ సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ గౌడ కులస్తులకు ప్రభుత్వం కేటాయించిన పథకాలు మరియు గీత కార్మికుల సమస్యలపై తన వంతు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా సరస్వతి బ్లాక్ కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ బతుకమ్మ ఉత్సవాలు



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ అక్టోబర్ 01: వేములవాడ పట్టణంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ ఉత్సవాలను విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఆనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని, ఉత్త మంగా వ్యవహరించాలని, బొడ్డమ్మ ఆరంభం నాటి నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు, ప్రకృతి పులకరించే పాటలతో చూడచ క్కగా వేడుకలను జరుపుకుంటారని, ఊరూ వాడా తేడా లేదనుకుండ రెట్టింపు ఉత్సాహంతో పండు గను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని అని అన్నారు. సమజాంలో ఐకృత, ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతారన్నారు. బతకమ్మకు అత్యంత ప్రీతికరమైనటు వంటి గౌరీమాతను గుమ్మడి పూలతో తయారు చేసి ఆ అమ్మవారి కృపను వారి పరివారానికి నిలుపు కుంటారని తెలియజేస్తూ బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ అనురాగం చాలా వెల్లివిరిస్తుందని వారు చెప్పారు. ఎనిమిది రోజుల బతుకమ్మ వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి అమ్మ వారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని, ప్రత్యేకంగా అమ్మవారి శరనవరాత్రవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమనిష్టాలతో కఠిన ఉపవాసాలను పాఠించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారని, అమ్మవా రిని పది రోజులలో పది అవతారాలలో సుందరంగా అలంకరించి అమ్మవారిని సపరివారంగా సుహా సినిలందరు సుందరంగా ప్రతిష్ఠాపనకు మరియు ఆశిర్వచనానికి అట్టహాసంగా శ్రీలలి త స సహస్ర నామ పారాయణ ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. అదే విధంగా సుమారు 150 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాటాల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బతుకమ్మ (పూల పండుగ) పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డలందరూ వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఒక చోట గుమిగూడి ఆనందోత్సవాల మధ్య ఆడుతూ పాడుతూ తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాదిగా జరుపుకుంటున్న ఈ పండుగకు కేసీఆర్ నాయకత్వాన ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపు వచ్చిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కేసీఆర్ పాలనలో పేదింటి ఆడబిడ్డలకు చీరలు బహుమతిగా అందజేసి గౌరవించడం జరిగిందని గుర్తు చేశారు. భక్తి ప్రపత్తులతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసిందిగా ఆడబిడ్డలను ఎంపీ రవిచంద్ర కోరారు.



## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో పబ్లిక్ రిలేషన్స్ పాత్ర చాలా ముఖ్యం

### – జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జండగే

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో పబ్లిక్ రిలేషన్స్ పాత్ర చాలా ముఖ్యమని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జండగే అన్నారు.సోమవారం నాడు జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిరంతరం చేపట్టే అభివృద్ధి పథకాలు, ప్రజల మేలు కోరే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించడంలో, వాటి ప్రాముఖ్యతను తెలియచెప్పడంలో పబ్లిక్ రిలేషన్స్ పాత్ర ఎనలేనినదని, జిల్లా యంత్రాగంతో, మీడియాతో అనుసంధానంగా ఉండి అలాంటి పబ్లిక్ రిలేషన్స్ బాధ్యతను జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు నిర్విఘ్నంగా నెరవేర్చారని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు క్షేత్రస్థాయి నుండి అద్వితీయ పాత్ర పోషిస్తూ జిల్లాను ముందంజలో నిలుపుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మీడియా ప్రతినిధులు, రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## బోగస్‌గా మారిన కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్

### స్థానిక సంస్థల్లో 42% బీసీ రిజర్వేషన్ల హామీని అటకెక్కించే కుట్ర

### హైదరాబాద్ లో బీఆర్ఎస్ నేతల భేటీ, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మోసంపై సమాలోచనలు

అధికారంలోకి రాగానే అన్ని వర్గాలనూ మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలను సహితం వంచించే ఎత్తులు వేస్తున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,శాసనమండలిలో విపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి విమర్శించారు. హైదరాబాద్ లో మంగళవారం మధుసూదనాచారి ఆధ్వర్యంలో మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలు సమావేశమై కామారెడ్డి కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ,న్యాయస్థానాల తీర్పులు, నిపుణుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లను ఎగ్గొట్టే కుట్రలు పన్నుతున్నదన్నారు. బీసిలను బోల్తా కొట్టించాలనే కాంగ్రెస్ పార్టీ కుయుక్తులను ఎప్పటికప్పుడు ఎండగట్టి, మనకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేదాకా బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ,మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, జోగు రామన్న,ఎల్. రమణలు మాట్లాడుతూ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లో అమలుచేస్తామని నమ్మబలికిన హామీల్లో

ఏ ఒక్కటీ అమలుచేయడం లేదని విమర్శించారు.42% బీసీ రిజర్వేషన్లతో పాటు బీసీలకు కాంగ్రెస్ సర్కార్ బాకీపడ్డ హామీలన్నీ అమలుచేసే వరకు ప్రభుత్వం వెంటపడతామని వారు హెచ్చరించారు.బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానుసారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామి గౌడ్, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్,బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ లు వీ.ప్రకాష్, జూలూరు గౌరీశంకర్, ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, నాగేందర్ గౌడ్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,పల్లె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశంలోని ప్రతి ఇండస్ట్రీకి ఐటిఐ విద్యార్థి చాలా అవసరం

### ఐటిఐ పూర్తి చేసిన ట్రయినీలకు కొన్ని లక్షల ఉద్యోగాలు

### హైదరాబాద్ ఇండస్ట్రీకి 50 మంది ఎంపిక

### జిల్లా శిక్షణ ఉపాధి కన్వీనర్ డి కవిత




వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 01: భారతదేశంలోని ప్రతి ఇండస్ట్రీకి ఐటిఐ విద్యార్థి చాలా అవసరమని రాజన్న సిరిసిల్ల జిల్లా శిక్షణ ఉపాధి కల్పన కన్వీనర్ డి కవిత అన్నారు. దేశీయ పరిశ్రమల కోసం వివిధ ట్రేడ్‌లలో నైపుణ్యం కలిగిన కార్మికులను తయారుచేయడం, ఉపాధి శిక్షణను అందించడం ద్వారా చదువుకున్న యువతలో నిరుద్యోగాన్ని తగ్గించడం, క్రమబద్ధమైన శిక్షణ ద్వారా యువకుల మనస్సులలో సాంకేతిక మరియు పారిశ్రామిక వైఖరిని పెంపొందించడం ఐటిఐ ల యొక్క ముఖ్య లక్ష్యాలుగా చెప్పవచ్చునన్నారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాధు వెంకట్రెడ్డి ఐటిఐ శిక్షణ కేంద్రంలో మంగళవారం జరిగిన స్నానకోత్సవంలో ఐటిఐ లో రెండు సంవత్సరాల పాటు ఎలక్ట్రిషన్ లో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 80 మంది విద్యార్థులకు, డీజిల్ మెకానిక్ లో సంవత్సర కాలం పాటు శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 18 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఐటిఐ ప్రిన్సిపల్ సాదు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి 50 మందిని ఎంపిక చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని వీరికి అప్రెంటిస్ షిప్ లో పదిహేను వేల వేతనం కల్పిస్తారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం ఐటిఐ కోర్సు చేయాలనుకుంటే కరీంనగర్ కామారెడ్డి సిద్దిపేట పట్టణాలకు వెళ్ళవలసి ఉంటుండే అని ఆయన గుర్తు చేశారు. ఐటిఐ ద్వారా ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులు భవిష్యత్తు కూడా బాగుంటుండే నన్నారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృత్తి విద్య కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వృత్తి విద్య కోర్సుల వలన పదవ తరగతి తరువాత చిన్న వయసులోనే ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లలో చిన్న వయసులోనే ఉద్యోగాలు స్కిల్ డెవలప్మెంట్ తో స్వయం పరిశ్రమలు నెలకొల్పుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కె సబేర బేగం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గౌస్ బాయి, వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, నాయకులు శ్రీ పాలరెడ్డి, గంట బుచ్చ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష**



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే,నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటిశ్రీనివాస రెడ్డి , సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు. భూముల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని, ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి సమస్యలు, ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్,జిల్లా రెవిన్యూ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద,మునిసిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖకు రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి ప్రతినిధుల వినతి పత్రం



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: రంగశాయిపేట మహంకాళి గుడి మైదానంలో అక్టోబర్ 12వ తేదీ విజయదశమి పండుగ రోజున నిర్వహించే రావణవద కార్యక్రమానికి ప్రభుత్వపరంగా వివిధ శాఖల వారీగా తగిన ఏర్పాట్లు చేయించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను కోరామని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ లు కోరారు.

ఉర్సు గుట్ట వద్ద నిర్వహించే రావణ వద కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేయడానికి గాను, రంగలీల మైదానంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే లకు రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు వినతి పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ లు మాట్లాడుతూ ఈ మహంకాళి గుడి ఆవరణలో గత 40 సంవత్సరములుగా ఈ రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే అక్టోబర్ 12వ తేదీ విజయదశమి పండుగ రోజున పెద్ద ఎత్తున రావణవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వెంటనే స్పందించిన కొండ సురేఖ రావణ వధ కార్యక్రమనికి ప్రభుత్వ పరంగా వివిధ శాఖల వారీగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినారు. ఈ సమావేశంలో రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కత్తెరపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు వచ్చాయి.. వృద్ధులకు అవగాహన కల్పించి వారికి న్యాయం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు వచ్చాయని వాటిపై వృద్ధులకు అవగాహన కల్పించి వారికి న్యాయం చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనగావించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల చూసే బాధ్యత పిల్లలపై ఉందని, పిల్లలు తమ తల్లి దండ్రులకు ప్రేమ, ఆప్యాయతలను పంచాలన్నారు.పిల్లలు వారి తల్లిదండ్రులను చూడకపోతే మెయిన్టేనెన్స్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం 2007లో రావడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం పిల్లలు తమ తల్లిదండ్రులను ఆర్థికంగా, శారీరకంగా, ఆరోగ్యం పరంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత పిల్లల పై ఉందన్నారు. సీనియర్ సిటిజన్స్ కు పెన్షన్ ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందన్నారు. విలువలతో కూడిన సంస్కృతి, సాంప్రదాయాలు పిల్లలకు నేర్పించాలని కలెక్టర్ సూచించారు.

తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని వారిని జాగ్రత్తగా చూసుకోవాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వయో వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సంక్షేమం కోసం పాటుపడాలని ఆయన అన్నారు. వయో వృద్ధులకు సంబంధించిన ప్రతి సమస్య పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వయో వృద్ధులను ప్రేమతో చూసుకోవాల్సిన బాధ్యత పిల్లల పైన ఉందని అన్నారు. 1991 వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీని వయో వృద్ధుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.వయో వృద్ధులు పిల్లలకు ఎవరూ భారం ,బరువు కాకూడదని , ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, మన సాంప్రదాయమని పిల్లలకు తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులకు పోషణ చట్టాల పై మండలా లలో అవగాహన కల్పించాలన్నారు.అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలకు ఆస్తి రాసిచ్చేటప్పుడు చాలా జాగర్తగా వహించాలని సూచించారు. వయో వృద్దులు ఎవరైనా ఇబ్బందులకు గురైతే అప్పీల్ చేయాలనీ, ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేదని అన్నారు. ప్రస్తుతం గ్రామాలలో 60 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే కనిపించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు, పిల్లలు చూడని తల్లిదండ్రులకు చట్టం రక్షణ కల్పించడం జరుగుతుందని, చట్టాలపై వారికి అవగాహన కల్పించాలని కోరారు. వయోవృద్ధులు భారం కాకుండా మన ఇంటి సంపద అనుకోవాలన్నారు,. రెవెన్యూ ద్వారా వయోవృద్ధులకు రక్షణ కవచం గా పనిచేస్తుందన్నారు పిల్లలకు తల్లిదండ్రుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన కోరారు.సీనియర్ సిటిజన్ అసోషియేషన్ సభ్యులను కలెక్టర్ సన్మానించారు. అనంతరం వయవృద్ధులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహ రావు. యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ డిఎంఎండ్ హెచ్ ఓ యశోద భువనగిరి ఆర్డీవో అమరేందర్. చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి. సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు బాలేశ్వర్. పోలి శంకర్ రెడ్డి. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కే మోహన్ రెడ్డి. బాలరాజు. సూపర్డెంట్ శశికళ సిడిపివోలు స్వరాజ్యం. శైలజ .జ్యోత్స్న. రమ సమీరా మీర్జా. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజును సత్కరించిన మున్నూరుకాపు ప్రముఖులు

మున్నూరుకాపు మహాసభ ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ తో పాటు హఫీజ్ పేట మున్నూరుకాపు సంఘం సలహాదారు పెరుక రమేష్, ఛైర్మన్ కానవేన రమేష్, అధ్యక్షులు పోగుల సతీష్, ఉపాధ్యక్షులు మంగళారపు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి వాసాల శ్రీనివాస్, కోశాధికారి కాశెట్టి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## సిమెంట్ పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

**సిఐటియు కన్వీనర్ వట్టెపు సైదులు**



వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం దొండపాడు సిమెంట్ పరిశ్రమ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు కన్వీనర్ వట్టేపు సైదులు అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జువారి సిమెంట్ కార్మికుల సమావేశం శౌరి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వట్టేపు సైదులు కార్మికులు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులు పరిశ్రమలో శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కేంద్రంలో బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక మూడు చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు ద్రోహం చేసినారని, దేశంలో బడా పెట్టుబడిదారులు ఆదాని, అంబానీ కంపెనీలకు కార్మిక చట్టాలను అనుకూలంగా మార్చారని వారు విమర్శించినారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యపరిచి పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, సిమెంట్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఫ్యాక్టరీల్లో వలస కార్మికుల రక్షణ లేక, కార్మికులు చనిపోతున్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, అనేక పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. కార్మికులకు విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని అన్ని సిమెంట్ పరిశ్రమల్లో యాజమాన్యాన్ని కోరినారు. కార్మిక సమస్యలపై ఎదుర్కొంటున్న సమస్యలను సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. హుజూర్నగర్ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ లో కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంలో సంబంధిత అధికారులు ప్రభుత్వం వైఫల్యం చెందిందని, కార్మికులకు హాస్పటల్లో డాక్టర్ అందుబాటులో ప్రమాదం జరిగినప్పుడు మెరుగైన వైద్యం చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు నాగయ్య, శౌరి రవి, నన్నేసా, సాంబ, జయరాజు, వీరయ్య, రాజశేఖర్, శీను, తదితరులు పాల్గొన్నారు.

## 440. కిలోల సారా బెల్లం.. 9. లీటర్ల నాటు సారా స్వాధీనం

**మారుతి వాహనం ద్విచక్ర వాహనం సీజ్.**

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జిన్నానాగార్జున రెడ్డి.**

వాయిస్ టుడే న్యూస్ చింతలపాలెం ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండలం మేళ్లచెరువు మండలాల్లో ఎక్సైజ్ అధికారులకు భారీగాచిక్కిన నాటు సారా బెల్లం మెళ్లచేర్వు మండలం కొత్త తండా కి చెందిన ఓర్సు వీరస్వామి మరియు ఓర్సు మంగమ్మ అను ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం హొండా ప్లాటిన పై సుమారు 04 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా గా సారా తో పాటు వాహనం ను మెళ్లచెర్వు వద్ద సీజ్ చేయడమైనది. అనంతరం చింతలపాలెం మండలం ఎట్టకుంట తండా కి చెందిన వాంకుదోతు రవి మరియు వాంకుడోతు నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు తమ మారుతి ఓమ్ని వాహనం పై 440 కిలోల బెల్లం మరియు %శీ%5 లీటర్ల సారాను తరలిస్తూ ఉండగా బెల్లం మరియు సారా తో పాటు వాహనం ను దొండపాడు వద్ద సీజ్ చేయడ మైనది. నిందితుల పై కేసు నమోదు చెయడమైనది. ఈ దాడుల్లో ఎస్సై దివ్య. సిబ్బంది రుక్మ రెడ్డి ధనుంజయ్ .జయరాజ్ పాల్గొన్నారు





## ఇస్లామియా గ్రౌండ్‌లో ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ని ప్రారంభించిన కొండా సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: నగరంలోని ఇస్లామియా కళాశాల మైదానంలో ఓం చండీశ్వరి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను మంగళవారం నాడు మంత్రి కొండా సురేఖ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి రోజుల్లో నగర ప్రజలు వ్యక్తిగత వృత్తిపరమైన పనులలో బిజీగా ఉంటూ ఉరుకుల జీవితాన్ని సాగిస్తున్నారు అటువంటి వారికి సేదా తీరటం కోసం మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి ఫన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వరంగల్ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే కార్యక్రమం చేపట్టిన ఎగ్జిబిషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందించడానికి మొట్టమొదటిసారిగా వరంగల్లో తాజ్ మహల్ మరియు లండన్ ఫారెన్ సిటీ బంకింగ్ ప్యాలెస్, సెట్టింగ్ లతో రంజింప చేయడానికి ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున ప్రజలందరూ దసరా సెలవుల్లో ఎగ్జిబిషన్ ను సందర్శించి విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఎం వేణు పటేల్, ఎం ధర్మేందర్ (శ్రీకాంత్),అంకిత్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధులను ఆదరించడం మన ధర్మం

### ఎన్ ఎస్ ఎస్ పోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రస్తుత పరిస్థితు లలో వయవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధులు మన కుటుంబ వ్యవస్థ, సంస్కృతి సాంప్రదాయాలకు, ఆర్థిక వ్యవస్థల లో వారి యొక్క పాత్ర ఎంతో గొప్పది కానీ ఇప్పుడు చిన్న చిన్న చిన్న కుటుంబ వ్యవస్థలో వృద్ధులపై చిన్న చూపు, నిరాదరణ మరియు మానసిక వేధింపులకు గురి అవుతున్నారనీ , ఇది మంచి పరిణామం కాదని వారిని అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత ఉందని, వారి ముందుచూపు మన అభివృద్ధికి బాటలుగా నిలుస్తాయని, సంస్కృతి సాంప్రదాయాలకు వయోవృద్ధులు ప్రతిబింబాలని కావున వారికి సేవ చేయాలని అన్నారు . ఈ సందర్భంగా వయోవృద్ధులకు వాలంటీర్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఫయాజ్, శివరాజ్ , సాత్విక్ దేవిశ్రీప్రసాద్ మనివిహార్,ఉదయశ్రీ, స్వాతి ,రాజనందిని, మిన్ను పాల్గొన్నారు.

## ఐబి మందు అడిగినందుకు వ్యక్తిని చితకబాదిన వైన్స్ సిబ్బంది

### వైన్స్ నిర్వాహకం పై వేలేకర్లు రాసిన రాతలకు అధికారుల చరమ గీతం




దంతాలపల్లి అక్టోబర్01(వాయిస్ టుడే):– మహబూబాబ్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలోని మంజునాథ వైన్స్ సిబ్బంది అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది. దంతాలపల్లి మండలంలో మంగళవారం సుమారు మూడు గంటల సమయంలో కొంద్రా లింగమూర్తి అనే వ్యక్తి ఐబి మందు అడగగా లేదనడంతో బెల్ట్ షాపులకు మాముందే తరలిస్తూ మేము అడుగుతే ఐబి లేదంటారు ఎందుకు అని ప్రశ్నించిన వ్యక్తిని బెల్ట్ షాపు సిబ్బంది ముగ్గురు వచ్చి షాపు ముందే చితకబాదారని బాధితుడు తమ బాధను వ్యక్తం చేశాడు. ఆ సమయంలో వారించిన విలేకరులను దూషించి దుర్భాషలాడీన షాపు సిబ్బందిపై మరియు మంజునాథ వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడని, అధికారులు ఈ విషయంపై కచ్చితమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రామయ్య విల్లు భళా

వరంగల్ (వాయిస్ టుడే)అక్టోబర్ 1 : అయోధ్య భాగ్యనగర సీతారామ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరంగల్ చేరుకున్న కోదండ రాముడి ధనుస్సు వరంగల్ బట్టల బజారులోని బాలానగర శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులకు దర్శనం ఇస్తుంది13 కిలోల వెండి, ఒక కిలో బంగారంతో రూపొందించిన విల్లును దర్శించుకొని తరించిన ఓరుగల్లు భక్తజనం దేశ వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు దర్శనం అనంతరం 2025 మార్చి నెలలో అయోధ్య కోదండరామ ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా కోదండరాముడి చేతిలో ప్రతిష్టించనున్న "కోదండం" ధనస్సు





# నేత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వ తోడ్పాటు: రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

**నేత కార్మికుల ద్వారా మహిళా సంఘాలకు చీరల పంపిణీ**

**ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను నేత కార్మికులు వినియోగించుకోవాలి**

**నేత కార్మికులు సమస్యలు , వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, పెండింగ్ బకాయిలు, తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ**



వాయిస్ టుడే ప్రతినిధి వేములవాడ, అక్టోబర్ 01: నేత కార్మికులు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలని, దీనికి అవసరమైన సంపూర్ణ తోడ్పాటు ప్రభుత్వం అందిస్తుందని, ద్వారా నేత కార్మికులకు లాభం చేకూరుతుందని రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడ లో పర్యటించిన రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ కు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్ లు స్వాగతం పలికారు. అనంతరం వేములవాడలో నేత కార్మికుల సమస్యలు , వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, పెండింగ్ బకాయిలు, ఆర్డర్లు తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, సిరిసిల్లలో ఎటువంటి సంక్షోభం ఉండవద్దని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, నేత కార్మికులు ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. నూలు డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించామని, మిగిలిన బకాయిలు ఉంటే వాటి చెల్లింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలోని మహిళ సంఘాలకు 2 చీరల చొప్పున ప్రభుత్వం నిర్ణయించిందని, దీని ద్వారా నేత కార్మికులకు ఉపాధి లభిస్తుందని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు.

తెలంగాణ సాంస్కృతి, చరిత్రను ప్రతిభంబించేలా మహిళా సంఘాల కు యూనిఫాం విధంగా ఆ చీర ఉండాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని, దానికి కొత్త బ్రాండ్ ఇమేజ్ రావాలని అన్నారు. మహిళా గ్రూపులతో, చేనేత పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడామని , పాలిస్టర్ చీర జరీ అంచు ఉంటుందని అన్నారు. ఆధునికంగా ఉండే విధంగా చీరలు తయారు చేయాలని సీఎం ఆదేశించారని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో స్వతంత్రంగా ఆ చీరలు తయారు చేసే అవకాశం కల్పించాలని ఆసాములు కోరడంతో ప్రభుత్వం ఈ సమావేశం ఏర్పాటు చేసి దానికి తగిన విధంగా చర్యలు చేపట్టిందని అన్నారు. నూలు డిపో పెట్టిన తర్వాత దాని తరలింపు బాధ్యత ఆసాముల దేనని అన్నారు. సొసైటీకి నూలు అప్పగించిన తర్వాత లాభాలను సేట్లు, ఆసాములు, వర్కర్లు ఎలా తీసుకుంటారు అనే అంశాలను వివరించాలని అన్నారు. ప్రస్తుతం వచ్చే లాభం అధికంగా ఆసాములకు చేరాలని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. 100% దీని పైన ఆధారపడకుండా ప్రైవేట్ మార్కెట్ లో కూడా చేనేతలు రాణించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. హైదరాబాద్‌లో కోఠి,బేగం బజార్ ప్యారడైస్ చుట్టు పక్కల ఉన్న ప్రాసెసింగ్ యూనిట్ సూరత్ నుంచి తెచ్చి ప్రింటింగ్ చేస్తున్నారని, మన సిరిసిల్ల చేనేతలు అవకాశాలు అంది పుచ్చుకోవాలని , అవకాశాలను చేనేతలు అందుపుచ్చుకోవాలని ప్రిన్సిపల్ కార్యదర్శి సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత రంగంలో అనుభవం కలిగిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక శ్రద్ధ వహించి సిరిసిల్ల జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారని అన్నారు. చేనేత సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, గత ప్రభుత్వం పెట్టిన 190 కోట్ల బకాయిలను విడుదల చేశారని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టెస్కో జీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే కొత్త పథకాల వల్ల దీర్ఘకాలంలో నేత కార్మికులకు లాభం చేకూరుతుందని అన్నారు. గతంలో కేవలం వైట్ క్లాత్ మాత్రమే తయారు చేశారని, అక్కడి నుంచి పీసీ, కలర్, జరీ అంచు చీరలు, జకాడ్ క్రమక్రమంగా మార్పు సాధించామని, ఈ మార్పు ఇంకా ముందుకు తీసుకొని వెళ్లాలని అన్నారు. నేత కార్మికులు సొంత కాళ్ళ మీద నిలబడాలని అన్నారు. సంఘ అధ్యక్షులకే కాకుండా ఆసాములకు కూడా లాభం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. టెస్కో అందించే ఆర్డర్లను చేస్తూనే ప్రైవేట్ రంగంలో గల అవకాశాలను చేనేతలు అందిపుచ్చుకోవాలని , హైదరాబాదులో ప్రతిరోజు లక్షల మీటర్ల ఆర్డర్లు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నాయని, వీటిని చేనేతల సాధించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆసాములు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన అవకాశాలను వాడుకుంటామని వచ్చే లాభాలను సంఘంలోని సభ్యులంతా సమానంగా పంచుకుంటామని, నూలు డిపో ఏర్పాటు వల్ల మంచి జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఆ సమయంలో తమ వద్ద పని చేసే కార్మికులకు సైతం లాభం చేకూరుస్తామని అన్నారు. ఈ సమవేశం లో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, ఏడీ హ్యాండ్లూమ్స్ సాగర్, నేత కార్మిక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి జూడో పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థి

వరంగల్ (వాయిస్ టుడే ) అక్టోబర్ 01: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు రాష్ట్రస్థాయి జూడో పోటీలు వరంగల్ లోని కెమిస్ట్ భవన్ లో నిర్వహించారు. ఈ పోటీలలో కరీమాబాద్ ప్రాంతం లో గల కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థి నాన చంద్రహాస్ బంగారు పథకం సాధించి జాతీయ స్థాయి పోటీల కు ఎంపిక కావడం జరిగింది. ఈనెల రెండవ తేదీ నుండి గుజరాత్ రాష్ట్రం లో నందియాల్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో తమ స్కూల్ విద్యార్థి చంద్ర హాస్ పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలపడం జరిగింది. జాతీయ స్థాయిలో కూడా రాణించి పాఠశాల పేరు మరియు రాష్ట్రం పేరు నిలబెట్టాలని ఈ సందర్బంగా అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రెసిడెంట్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని కోచ్ ఠాకూర్ రోహన్ సింగ్ ఇతర అధ్యాపకు బృందం పాల్గొనడం జరిగింది.

## పసునూటి న్యూరో మల్టీ స్పెషాలిటీ కేర్ ఆస్పత్రిలో ప్రారంభమైన వైద్య సేవలు

### ప్రారంభించిన మంత్రి కొండ సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: వరంగల్ నగరంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరో కొత్త ఆసుపత్రి ప్రారంభం అయింది. నగరం 80 ఫీట్ రోడ్ లో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ అభిలాష్ గజ్జల ఆధ్వర్యంలో పసునూటి న్యూరో మల్టీ స్పెషాలిటీ కేర్ ఆస్పత్రిని అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సురేఖ రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలన ద్వారా పసునూటి న్యూరో మల్టీ స్పెషాలిటీ కేర్ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ నగరంలో అనారోగ్యంతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు చేసి త్వరగా కోలుకొని ఇంటికి వెళ్లేలా సేవలు అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమం లో ఆసుపత్రి అధినేత డాక్టర్ అబిలాష్ మాట్లాడుతూ ప్రజలకు మెదడు వెన్నెముకకు సంబంధించి అత్యాధునిక వైద్యం అందించేందుకు అందరికీ అందుబాటులో ఉండే ధరలతో కొత్తవాడలో ఆసుపత్రిని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమార్, డాక్టర్ ఎం మాధవి, డాక్టర్ కరుణ శ్వేత, ఏ దిలీప్ కుమార్ నాయుడు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి**

**రెండు పడక గదులు పంపిణీ చేయాలి**

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 01: ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడారు.




ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశం లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఆర్డిఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంపత్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, డీటీసీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**-రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ**

**-నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలిసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించిన మంత్రి.**



వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం నాడు ఉర్సు కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జిల్లా కలెక్టర్ డా సత్య శారద బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సమీక్షించి సమర్థ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు.బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని,ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్లు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహాదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, గుండు పూర్ణచందర్, మధుసూదన్ రాం మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## రంగశాయిపేటలో బొడ్డెమ్మ నిమజ్జనం

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 01: వరంగల్ నగరంలోని రంగశాయపేట 42వ డివిజన్ లో మంగళవారం నాడు ఆదర్శనగర్ ఉర్సు రోడ్డులో చీకటి సరోజన నివాసంలో బొడ్డెమ్మ పండుగ తొమ్మిదవ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ బొడ్డెమ్మ కార్యక్రమంలో మహిళలు సాయంత్రము 5 నుంచి 8 గంటల వరకు బొడ్డెమ్మను అలంకరించి నైవేద్యాలు సమర్పించి బొడ్డెమ్మ పాటలతో కోలాటం ఉయ్యాల పాటలు పాడుతూ ఆటలాడారు,అనంతరం నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మా నిద్రకూ నూరేళ్లు నీకు వేయి ఎండ్లు పాలిచ్చే తల్లికి బ్రహ్మ వేయిండ్లు నిన్ను కన్నది తల్లికి నిండు నూరేళ్లు నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మా అంటూ నిద్రపుచ్చారు అనంతరం మహిళలందరూ కలిసి రంగుసాయిపేట బెస్తం చెరువు వద్దకు బొడ్డెమ్మను తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ బొడ్డెమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు చీకటి సరోజన, ఇటికాల సంధ్యారాణి, చిట్ల ఉషారాణి, చిట్ల సంధ్యారాణి ,మిట్టపెల్లి రమాదేవి, పేరాల పుష్ప ,వంచనగిరి కరుణశ్రీ ,బంగారి సుమలత, కౌటం సరస్వతి ,శంకేసి చిన్న రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ములుకనూర్ ఎస్.ఆర్.కే పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

### పాఠశాలల్లో పండుగలు మత సామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం :ప్రిన్సిపాల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి

భీమదేవరపల్లి వాయిస్ టుడే అక్టోబర్ 01: దసరా సెలవులు బుధవారం నుంచి ప్రారంభంకానుండడంతో మంగళవారం మండలంలోని ముల్కనూర్ ఎస్.ఆర్.కే స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతోఅలరింపజేశారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులతో ఆకట్టుకున్నారు. మహిళ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినిలు బతుకమ్మ ఆడారు. స్కూల్లో స్పీకర్ల సహాయంతో బతుకమ్మ పాటలు పెట్టుకొని ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, పండుగలుమతసామరస్యానికి, ఐక్యతకు నిదర్శనం అని అన్నారు. పంచభూతాలలో ప్రకృతిని కాపాడి, దైవంగా భావించే పండుగలలో బతుకమ్మ పండుగ ప్రముఖమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కవిత, ఉమామహేశ్వరి, శృతి, ఎం. అశ్విని, భీమేశ్వరి, జి. అశ్విని, అస్మా, అభిలాష్, రామకృష్ణ, శోభ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ...బతుకమ్మ ఉయ్యాలో.... తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ సందడి

### నేటి నుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం



తొర్రూరు, అక్టోబర్ 1 వాయిస్ టుడే : బతుకమ్మ.... బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు గౌరమ్మ ఉయ్యాలో.... నేటి నుండి తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ పాటలతో తెలంగాణ పల్లెలు మారుమ్మోగనున్నాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా మహిళలు, యువతులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు బుధవారం నుండి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రధాన ప్రత్యేకతగా నిలిచే బతుకమ్మ వేడుకలను, సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణా వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో మహిళలు బుధవారం ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభించనున్నారు. మహాలయ అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలయ్యే ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు బతుకమ్మలను ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో పేర్చి సుందరంగా అలంకరిస్థారు. గ్రామాల్లోని పెద్దచెరువు ప్రధాన కూడళ్లలో బతుకమ్మ పాటలతో, కోలాటం ఆటలతో సందడి చేస్తారు.



## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

జమ్మికుంట అక్టోబర్ 1 (వాయిస్ టుడే): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది. కళాశాల విద్యార్థినిలు, అధ్యాపకురాలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. ఆటపాటలతో ఆడారు.సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఓదేలు కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర%శీ%, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎల్ రవీందర్, డాక్టర్ ఈ రవి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్యామల, స్టాప్ సెక్రెటరీ డాక్టర్ గణేష్, డాక్టర్ మాధవి, ఉమా కిరణ్, రాజ్ కుమార్, కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, రవి ప్రకాష్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, సాయి,విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏకశిలా యూత్ అసోసియేషన్ అండ్ లైబరీ ఆధ్వర్యంలో

### వృద్ధులకు సన్మానం..

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 1: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా ఖిలా వరంగల్ మండల్ తిమ్మాపురం ఏకశిలా యూత్ అసోసియేషన్ అండ్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు డివిజన్ లోని స్థానిక వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఏకశిలా యూత్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు మేకల సూరయ్య హాజరై కార్యక్రమం లో మాట్లాడుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి కుటుంబ సభ్యులను ప్రయోజకులను చేసి నేడు ఎంతో మంది వృద్ధులు అనాధలుగా ఆత్మాభిమానం కోల్పోయి జీవిస్తున్నారని అన్నారు కాబట్టి వృద్ధులను కుటుంబ సభ్యులే కాకుండా సమాజం కూడా గౌరవించుకోవాలని తెలిపారు వృద్ధులు ఎంతో కష్టపడి శ్రమించి కన్న పిల్లలను ఉన్నతమైన హెూదాలో నిలబెట్టి నేడు వృద్ధాశ్రమాల పాలవుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు మేకల యాదగిరి ని, మేకల చంద్రమ్మ ని, మేకల కొమురయ్య, బండి గట్టు మల్లు,తదితర వృద్ధులకు శాలువా కప్పి పుష్పగుచ్చలు అందించి వారిని గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి జీవిత అనుభవాలను కుటుంబ అనుబంధాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు ఇల్లందుల రవి, కళాకారులు కల్వచర్ల భీమ లింగం, గ్రామ పెద్దలు మండల సారయ్య, బండి శంకర్, కొమ్మలు, బండి సుధాకర్,కొమురయ్య, తదితరులు ఈ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు



## సబ్ ట్రెజరీ ఏ టి ఓ మోాయిస్ జహాన్‌కు సన్మానం చేసిన కరీంనగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ యు నాగరాజు



హుజూరాబాద్ అక్టోబర్ 1 (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా హుజరాబాద్ డివిజన్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఏటీవో మోాయిస్ జహాన్ కు సోమవారం రోజు రాత్రి సిటీ ఫంక్షన్ హాల్ హుజూరాబాదులో పదవి విరమణ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ యు నాగరాజు ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి పాల్గొనగా కార్యక్రమానికి సభాధ్యక్షు లు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఖజానా డిప్యూ టీ డైరెక్టర్ యు నాగరాజు మాట్లాడుతూ హుజురాబాద్ కరీంనగర్ హనుమకొండ వరంగల్ జిల్లాలో జూనియర్ అకౌంటెంట్ స్థాయి నుండి అకౌంటెంట్ ట్రెజరీ అధికారిగా ఎదిగిన హుజురాబాద్ ఏ టి ఓ ఈరోజు నీతి నిజాయితీతో పనిచేసి ఖజానా డిపార్ట్మెంట్లో చాలా మంచి పేరును సంపాదించుకోవడం చాలా అదృష్టం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించటంలో చాలా మంచి పేరు సంపాదించుకున్నందుకు ఆమెకు ప్రత్యేక అభినందన లు తెలియజేస్తూ శాలువాతో పుష్పగుచ్చాలకు స్వీట్లు తినిపించి జిపిఎఫ్ కు సంబంధించిన ప్రోసిడింగ్ కాపీ అందరి సమక్షంలో అందజేయడం జరిగింది. హుజురాబాద్ ఏటీవో తన సర్వీస్ 37 సంవత్సరాలు పనిచేస్తూ ఈరోజు పదవి విరమణ కార్యక్రమానికి ఇంతమంది ఉద్యోగులు పెన్షనర్లు హాజరు కావడం చాలా సంతోషమని దాదాపు 5 గంటలు ఓపికతో సిటీ ఫంక్షన్ హాల్ లో అందరూ ఇంత క్రమశిక్షణతో ఉండటం నేను మొట్టమొదటిసారి పదవి విరమణ కార్యక్రమం చూడటం జరిగిందని అందుకు ఈ కార్యక్రమానికి హాజరైన అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు పెన్షనర్లకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ హుజురాబాద్ సబ్ ట్రెజరీ పరిధిలో పెన్షనర్లు 1700 మంది అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి సంబంధించిన జీతాలు ఇదే సబ్ ట్రెజరీ ద్వారా మంజూరు చేసి స్టేట్ బ్యాంకు పెంచటం ప్రతినెల పంపించడంలో ఇదే సబ్ ట్రెజరీలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఒక కుటుంబం లాగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉదయము నుండి సాయంత్రం వరకు పనిచేసి ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల పెన్షనర్ల వద్ద చాలా మంచి పేరు సంపాదించుకోవటం జీవితంలో చాలా మంచి రోజు ఇది ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగి ఆ శాఖలో పని చేస్తూ 37 సంవత్సరాల తర్వాత పదవి విరమణ పొందిన రోజు ఇంత మంది ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ప్రతి ఒక్కరు వచ్చి ఏ టి ఓ కు శాలువలు పుష్పగుచ్చాలతో సన్మానించడం చాలా సంతోషమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా అన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ హుజురాబాద్ సబ్ ట్రెజరీ లో ఏ టి ఓ ఇన్ని సంవత్సరాలు చాలా మంచిగా పని చేస్తూ పెన్షనర్ల వద్ద కూడా చాలా మంచి పేరు సంపాదించుకున్న అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అని అందరూ పెన్షనర్ల అందరి తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రిటైర్డ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాష వారి సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో శాలువాలు పుష్పగుచ్చాలతో మెమోటో ఇచ్చి భారీ ఎత్తున సన్మానం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాదాపు 500 మంది ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు ప్రతి ఒక్కరికి భోజనం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి పాల్గొన్న అధికారులు సోఫియా నీరజ పద్మ హనుమకొండ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్ వరంగల్ డిప్యూ టీ డైరెక్టర్ విజయ సారథి హుజురాబాద్ సబ్ ట్రెజరీ అధికారి శివరామకృష్ణ మల్లేష్ భూపాల్ పల్లి డిప్యూటీ డైరెక్టర్ ఇంచార్జ్ బెనర్జీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఖజానా ట్రెజరీ డిపార్ట్మెంట్ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు జనరల్ సెక్రెటరీ గులాం రసూల్ కళాకారులు వేణుగోపాల్ రామనారాయణ రిటైర్డ్ టీచర్ శ్రీమతి ముంతాజ్ హుజురాబాద్ సబ్ రిజిస్ట్రార్ జావీద్ ఎమ్మార్వో ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నూతన మండల విద్యాధికారిని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ఇల్లందకుంట అక్టోబర్ 1 (వాయిస్ టుడే): మండల కేంద్రానికి నూతనంగా వచ్చినటువంటి మండల విద్యాధికారి రాములు నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోడిశాల పరమేష్ , గంగారపు మహేష్ ,సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.



## రూసో బిఎడ్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 1 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి లోని రూసో బీఎడ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు, ముందస్తుగా బతుకమ్మ పండుగ వైభోపీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలు సేకరించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు . ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండగ బతుకమ్మని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ సాంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించి ఉత్తమంగా వ్యవహరించాలని కోరారు బొడ్డెమ్మ ఆరంభం నాటునుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని వారు చెప్పారు బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాటం ద్వారా ప్రదర్శించారన్నారు. ప్రతి సంవత్సరం తమ కళాకారులలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుషో కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్,సంపత్ కుమార్,అధ్యాపక బృందం రాజ్ కుమార్, బాలయ్య ,సురేష్ ,మోహన్, మౌనిక, ఏవోలు సత్యం ,శ్రీనివాస్ ,ఆంజనేయ ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు

## వరద కాలువలో గల్లంతైన కోదురుపాక వాసి

### గజ ఈతగాలతో గాలించిన దొరకని ఆచూకి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 1: బోయినిపల్లి మండలం లోని కొదురుపాక గ్రామానికి చెందిన నాగుల కిషన్ మంగళవారం వరద కాలువలో కాలువలో పడి గల్లత్తయ్యాడు. గజ ఈతగాలతో గాలించిన దొరకని కిషన్ ఆచూకీ ఎస్సై పృథ్వి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం కొదురుపాక గ్రామానికి చెందిన నాగుల కిషన్ నిత్యం ఎప్పటిలాగే వ్యవసాయ పనులకు వెళ్ళాడు. వ్యవసాయ మోటారు పనిచేయకపోవడం తో తన స్నేహితులతో కలిసి వరద కాలువలో ఉన్న వ్యవసాయ మోటార్ కి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వరదకాలువలో పడి గల్లంతయాడని అన్నారు. గల్లంతైన వ్యక్తిని వెతకడం కోసం గజ ఈత గాళ్లు ప్రయత్నం చేస్తున్నారని అన్నాడు. సంఘట స్థలానికి వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ , ఎస్సై పృథ్వీధర్ గౌడ్ లు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు కిషన్ కు భార్య రేఖ, రెండు నెలల కూతురు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. కిషన్ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు

## నల్ల పోచమ్మ గుడికి విరాళాలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 1: బోయిని పల్లి మండలం విలాసాగర్ గ్రామం నల్ల పోచమ్మ గుడికి కీర్తిశేషులు రామంచ హనుమన్ విజయలక్ష్మి ఒక లక్ష రూపాయలు గుడి నిర్మాణం కోసం విరాళాలుగా అందజేశారు. ఇంకెవరైనా దాతలు ఉంటే విగ్రహాలు ప్రతిష్టాపన కోసం విరాళాల రూపకంగా ఇవ్వగలరని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహానికి విరాళం అందజేత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 1: బోయినపల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం కొరకు బోయినపల్లి లోని కురుమ సంఘానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూసరవీందర్ 25వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,జిల్లాకురుమ సంఘం అధ్యక్షులు ఏనుగుల కనకయ్య ,బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి , కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి తిరుపతి కురుమ కుల బాంధవులు కూస రవీందర్ , నూతన మార్కెట్ చైర్మన్ బోయిని యెల్లెష్ ని సన్మానించరు.





## మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అక్టోబర్ 1( వాయిస్ టుడే ): మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రల్లో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈరోజు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని వారు సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నటువంటి పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చే పేద ప్రజానికం పూర్తి వైద్యాన్ని ఇక్కడనే అందించే విధంగా ఆస్పత్రులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు. ఈమధ్య కిడ్నీ పేషెంట్లు డయాలసిస్ రోగులు ఎక్కువ మొత్తంలో వస్తున్నటువంటి ఈ పరిస్థితులలో డయాలసిస్ మిషన్లను పెంచే ప్రయత్నాలు జరగాలని వారు సందర్భంగా కోరారు. . ఆస్పత్రి ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశాలు తరచుగా జరగాలని దాని ద్వారా ఆసుపత్రికి ఎటువంటి సౌకర్యాలు అవసరమవుతాయి అనే విషయంలో చర్చ జరుగుతుందని అటువంటి చర్చ జరగాలని జరిగే విధంగా సమావేశాలు నడపాలని వారు సూచించారు. అదేవిదంగా ఇంత పెద్ద ఆసుపత్రి లో జనరేటర్ సౌకర్యం పూర్తి స్థాయి లో లేకపోవడం బాధాకరం అని వెంటనే జనరేటర్ ఆసుపత్రి మొత్తానికి అందుబాటులో ఉంచాలని తెలిపారు.సిటీస్కాన్, అల్ట్రా సౌండ్, లాంటి సౌకర్యం వెంటనే కల్పించి రోగులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆసుపత్రి లో బెడ్ల కొరత లేకుండా, వైద్య%శీ% కోసం వచ్చేవారికి అన్ని రకాల సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేసారు. గర్భిణీ స్త్రీ ల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారికీ అన్ని వేళలో వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. వారితో పాటు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్,గౌతంరెడ్డి, లక్ష్మి నారాయణ, వినోద్ నాయక్, పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

### స్వచ్ఛభారత్ చేయడమే మా లక్ష్యం కరస్పాండెంట్ మల్లు రవీందర్ రెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 1 (వాయిస్ టుడే): విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందని ప్రగతి హై స్కూల్ కరస్పాండెంట్ మల్లు రవీందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మంగళవారం రెడ్డి కాలనీలో పాఠశాల ప్రాంగణమందు, కాలనీలోని పలు వీధులలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం పట్ల విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీయడమే తమ లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మల్లు శేఖర్ రెడ్డి, అధ్యాపక బృందం జె రవీందర్ రెడ్డి రమేష్ గడగోజు సాగర్ వహీదా రాపోలు శ్రీనివాస్ వెంకట్ రెడ్డి ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 1 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ లో, ముందస్తుగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలు సేకరించి బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిల్లా ఆనందం మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండగ బతుకమ్మని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ సాంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించి ఉత్తమంగా వ్యవహరించాలని కోరారు బొడ్డెమ్మ ఆరంభం నాటునుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని వారు చెప్పారు . ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కోలాటం ద్వారా ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా చంద్రమౌళి , కృష్ణ హరి, రాంప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టే ఫలి సుఖి అన్నారు పెద్దలు - అది నిరూపించాడు సంతోష్



హుజురాబాద్ అక్టోబర్ 1 (వాయిస్ టుడే): ఒక వ్యక్తి ఒక ఉద్యోగం సాధించడమే గగనం అవుతున్న నేటి తరుణంలో ఒక వ్యక్తి ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించడం పలువురిని ఔరా అనిపిస్తుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎలబోతారానికి చెందిన కొండపర్తి సంతోష్ ఇటీవల విడుదల చేసిన DSC 2024 ఫలితాలలో 78.53 మార్కులతో లాంగ్వేజ్ పండిట్ తెలుగులో కరీంనగర్ జిల్లా ఫస్ట్ ర్యాంక్, 74.53 మార్కులతో స్కూల్ అసిస్టెంట్ తెలుగు కరీంనగర్ జిల్లా 5వ ర్యాంకు సాధించాడు. గతంలో గురుకుల టిజిటి ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకు సాధించి ప్రస్తుతం సైదాపూర్ గురుకుల పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఒకే ఏడాదిలో మూడు ఉద్యోగాలు సాధించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన కేరళ స్కూల్ విద్యార్థులు

ఇల్లంతకుంట : కేరళ మోడల్ హైస్కూల్ లో విద్యతోపాటు క్రీడారంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడంతో రాష్ట్ర స్థాయి పోటీలో రాణిస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా బోయినిపెల్లి మండలం, కురిక్యాల లో నిర్వహించిన అండర్-17 సైకిల్ పోలో రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రథమ బహుమతి మహబూబాద్, ద్వితీయ బహుమతి హైదరాబాద్ జట్లు పొందగా, రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి తృతీయ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకలను పాఠశాలలో మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ%ొ% విద్యార్థుల అభిరుచికనుగుణంగా వారిని ఆయ రంగాల్లో నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. నిత్య శిక్షణతో ఆయా రంగంలో వారిని ప్రోత్సహించడంతో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని వారు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించి పేరు ప్రఖ్యాతలు సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు నిరంజన్, అధ్యాపకులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, ఘనీ, బిజూ, ఏబిన్, రాజేందర్, మహేందర్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట పాతగుండ్లపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: పాతగుండ్లపల్లి లో ఘనంగా బతుకమ్మ సంబరాల... ఆడపడుచులు అందరూ కలిసి గుణువుపువ్వు,తంగెడుపువ్వు,ముత్యాల పువ్వు లతో బతుకమ్మను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు హారతి ఇచ్చి కాలనీ కాలనీలో బతుకమ్మను పెట్టి ఆడపడుచులు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ దాండియా ఆడుతున్న సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో లావణ్య,దేవి,శ్రీ సంధ్య, మంజుల, మాధవి, శిరీష, చంద్రలేఖ, భాగ్య,మౌనిక, స్వప్న,స్వాతి,సునిత కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా



మిర్యాలగూడ అక్టోబర్ 1( వాయిస్ టుడే ) మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం నందు బ్రేక్ ఫెయిల్ అయ్యి అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్ లో గాయపడిన విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విద్యార్థులకు వెంటనే వైద్యం అందించాలని హాస్పిటల్ సూపర్ండెంట్ వైద్యులకు సూచించారు . గాయపడిన విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులతో మాట్లాడి నేను తోడుగా ఉన్నాను అని వారికి ధైర్యం ఇచ్చారు. అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి విద్యార్థులు గాయపడి ఇంత సమయం అవుతున్నా ఇంతవరకు మీరు ఎందుకు రాలేదు అని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లల స్కూల్ బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడుపుతున్నారు అని వారిపై మండిపడ్డారు. అనంతరం విద్యార్థులకు అందరికీ దగ్గరుండి ఎక్స్ రే తీయించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు మాకు పరిస్థితులను తెలియజేయాలని డాక్టర్స్ కి ఆదేశించారు,ఏదైనా అత్యవసరం అయితే ప్రైవేటు ఆసుపత్రికి తరలించమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎడవల్లి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదిగొండ మండలం ఎడవల్లి పాఠశాల నందు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పువ్వులను, ఆకులను తీసుకువచ్చి అందమైన బతుకమ్మలను పేర్చడం జరిగింది. తర్వాత బతుకమ్మ పాటలకు నృత్యాలు వేస్తూ ఆడి పాడి అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎమ్.నాగలక్ష్మి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మల్ల,ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగినది. పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలి.

# విద్యా భారతి పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### డీజే పాటలతో అలరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు మహిళలు...

### బంజారా మహిళల నృత్యాలు ఆకర్షనీయంగా నిలిచాయి

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 01: నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో బతుకమ్మ బతుకమ్మల పాటలతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, మహిళలు డీజే పాటలతో ఓరెత్తిస్తూ నృత్యాలు చేస్తూ అంబరా నంటిన బతుకమ్మ సంబరాలు. తెలంగాణలో ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని తెలియజేస్తూ,

ప్రకృతిలో సూర్యచంద్రులను కొలిచిన విధంగానే వివిధ రకాల పూలను కొలిచే పండుగ మన రాష్ట్రంలో కొనసాగుతోంది. తిరొక్క రంగుల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను పాట రూపంలో పాడుతూ బతుకమ్మను కొని ఆడతారు. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులను పిలుచుకొని కుటుంబమంతా సంబరాలు చేసుకుంటు, బతుకమ్మ ఒక సామాజిక ఉత్సవం. మత, వర్గ, కుల, వృత్తి, ప్రాంత సంప్రదాయాలకు అతీతంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ వారసత్వాన్ని ప్రపంచానికి చాటింది. అశ్వయుజ అమావాస్యనాడు ఎంగిలి పూల పేరుతొ ఎంగిలికాని పూలతొ పేర్చిన బతుకమ్మతో మొదలై%ౌ% తొమ్మిది రోజులు కొనసాగి దుర్గాష్టమి నాడు సద్దుల బతుకమ్మతో పూర్తవుతుంది. ప్రకృతిలో లభించే అన్ని రకాల పూలతో



బతుకమ్మను పేర్చి ఆడ మగ వయోభేదం లేకుండా ఈ పండుగలో పాలుపంచుకుంటారు.తెలంగాణలో బతుకమ్మ పండగకు ఉన్నంత ప్రాముఖ్యత మరే పండగకు ఉండదు. ఒక్కోరోజుకు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కో బతుకమ్మను పేరుస్తూ.. ఊరూవాడా ఏకమై పండగ చేసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గంగాసింగ్, కరస్పాండెంట్ పోతన్న, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ, మధుసూదన్, సాయినాథ్, భోజన్న,కొట్టే ప్రవీణ్, రాజు, రాజు, దేవకి, కవిత, శ్రావణి, వైష్ణవి, అస్మిత, సరోజన, రాణి, గంగామణి, సరస్వతి, నేహా, ఆయా గ్రామాల తల్లిదండ్రులు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలకు అటానమస్ హెూదా

భద్రాచలం, అక్టోబర్ 01 (వాయిస్ టు డే): భద్రాచలం లోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల కు అటానమస్ హెూదా లభించింది. ఇందుకు కళాశాల సిబ్బంది, విద్యార్థులతో పాటు పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం అటానమస్ కమిటీ బృందం మంగళవారం డిగ్రీ కళాశాల ను సందర్శించింది. గతం లో ప్రకటించిన కళాశాలకు అటానమస్ హెూదా ను యూనివర్సిటీ బృందం అందజేసింది. ఈ శుభ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్ మాట్లాడుతూ "నాలుగు దశాబ్దాల పాటు గిరిజన ప్రాంతంలో సేవలందిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది, జాతీయ స్థాయిలో న్యాక్ 'బి ప్లస్ ప్లస్' సాధించిన కళాశాల నేడు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హెూదా లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది గిరిజన విద్యార్థుల పాలిట వరం గా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్ని పంచుకున్నారు.



# ముదిగొండలో 5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఖమ్మం జి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ముదిగొండ ఇండస్ట్రియల్ ఏరియా లో నిర్వహించిన తనిఖీలలో ఒక వ్యక్తి నుండి సుమారు (5.100) కేజీల ఎండుగంజాయిని స్వాధీన పరుచుకొనుట జరిగినది. పట్టుబడిన వ్యక్తి పాలకుర్తి గ్రామం,పెద్దపల్లి, ప్రాంతానికి చెందినవారు. ఇతను ఎండు గంజాయిని ఆంద్రప్రదేశ్ లోని చెట్టి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తి వివరాలు అడపా అరుణ్ కుమార్ గా గుర్తించినారు. ఇట్టి దాడులలో ఎక్సైజ్ అధికారులు కె.జగన్నాధరావు (ఎస్ హెచ్ ఓ), టీ.లత (పి మరియు ఈఎస్ఐ), మరియు సిబ్బంది పి.శ్రీనివాస్ (పి మరియు హెచ్ సీ), వెంకటేశ్వర్లు,లాలూ, రామారావు, హరీష్, బలరాం పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో శ్రీ మద్ది అంజన్న దర్శనం

### మంగళవారం సందర్భంగా దేవస్థానానికి పోటెత్తిన భక్తులు..

### స్వామివారి ఒక్కరోజు ఆదాయం లక్ష 16 వేలు..

### హనుమత్ నామస్మరణతో మారు మ్రోగిన ఆలయం..



జంగారెడ్డిగూడెం, అక్టోబర్1 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో దేవస్థానం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారికి విశేష పూజల నిర్వహించుకున్నారు. తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి. మంగళవారం కావడంతో దర్శనాలకు విచ్చేసిన భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ మధ్య ఆంజనేయస్వామి కి ఘన చరిత్ర ఉంది, స్వామివారు కోరిన వెంటనే తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. ఆలయ అర్చకులచే అన్నప్రాసనలు, వాహన పూజలు చేయించుకున్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,16,269 రూపాయలు ఆదాయం సమకూర్నట్లు దేవస్థానం కార్య నిర్వహణ అధికారిణి ఆర్ వి చందన తెలిపారు. దేవస్థానానికి విచ్చేసిన భక్తులు సుమారు 1200 మంది కి స్వామి వారి నిత్య అన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయం వద్ద బొర్రంపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్య సేవలు అందించారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

# భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా దేవదానం

భద్రాచలం, అక్టోబర్ 01 (వాయిస్ టు డే ). భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా సీనియర్ న్యాయవాది, మాజీ ఎ పి పి కోటా దేవాదానం బాధ్యతలు చేపట్టారు. స్థానిక మొదటి శ్రేణి న్యాయస్థానం హాల్ లో మంగళవారం దేవదానం అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించారు. గతం లో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్ష స్థానంలో కోటా దేవదానం, టి. చైతన్య పోటీ పడ్డారు. ఆ ఎన్నిక లో ఇద్దరికీ సమానం గా ఓట్లు వచ్చాయి. దీంతో ఎన్నికల అధికారుల సమక్షం లో ఇరువురూ చెరి ఆరు నెలల పాటు బార్ అసోసియేషన్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించల్సిందిగా నిర్ణయించారు. ఇందు లో భాగం గా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు మొదటి ఆరు నెలలు టి. చైతన్య అధ్యక్షులు గా పనిచేశారు. ఒప్పందం మేరకు చైతన్య పదవీకాలం పూర్తి కావడం తో కోటా దేవదానం అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన అక్టోబర్ 01 నుండి 2025 మార్చ్ 31 వరకు ఆరు నెలలపాటు ఆ బాధ్యతల్లో ఉంటారు. ఈ కార్యక్రమం లో మేజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ నాయకుల విన్నపానికి స్పందించిన కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్




కూకట్ పల్లి : అక్టోబర్ 1(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ డి.హరి ను సీపీఐ కార్యకర్తలు డయల్ యువర్ డియం. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ప్రశాంత్ నగర్ బస్సు ప్రాంగణంలో బస్సు పాసు కౌంటర్ ను అడగడం జరిగింది. కూకట్ పల్లి డిపో డి.యం. స్పందించి ఉన్నతాధికారులను సంప్రందించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్టోబర్ ఒకటి న దివ్యాంగుల బస్సుపాస్ కౌంటర్ ను ప్రారంభించడం జరిగింది. మొదటి బస్సుపాసును యం.శివ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ మరియు యూనిట్ సెక్రటరీలు యం. డి. ఇక్బాల్, కె.మోనోచారి,యం. డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# మురిగిపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాస, చిత్రలేఖన పోటీలు..




నెల్లూరు, అక్టోబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక తడికల బజార్,రేబాలవారి నగరపాలక ఉన్నత పాఠశాల లో వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మురిగిపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ నిర్వహించారు. గాంధీజీ గొప్పతనాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులు ఎంతో చక్కగా తమ వ్యాసాలలో వివరించారు. అలాగే వివిధ భంగిమలలో మహాత్మా గాంధీ చిత్రాలను విద్యార్థిని విద్యార్థులు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ రెండవ తేదీ నుంచి విద్యార్థులకు సెలవలు ఉన్న నేపథ్యంలో ముందుగా నేడు ఈ పోటీలను నిర్వహించామన్నారు. చివరగా వ్యాసరచన,చిత్ర లేఖన పోటీల లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ బాబు,ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఎన్.సి.సి.ఆఫీసర్ బాల బ్రహ్మచారి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే..




వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ప్రభుత్వ జూనియర్ కళాశాల యాదగిరిగుట్టలో ప్రెషర్స్ డే పార్టీ ఘనంగా జరుపుకున్నారు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మంజుల మేడం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల యందు ముందు ఉండాలని మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు ఇతర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి !

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి

భద్రాచలం, అక్టోబర్ 01 (వాయిస్ టు డే ) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం శాఖ మహాసభల్లో భాగం గా మంగళవారం స్థానిక సీపీఎం రాజుపేట , చాకలి ఐలమ్మ శాఖ మహాసభలు జరిగాయి. ఎర్రంశెట్టి బేబీ అధ్యక్షతన జరిగన ఈ మహాసభలో నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న ఆరు గ్యారెంటీలు అమలు లో విఫలమైందని విమర్శించారు. ఉచిత కరెంటు, గృహ జ్యోతి పథకం అరకొరగా అమలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 2500 రూపాయలు ఫించను ఇస్తామని చెప్పి నేటికీ అది అమలు చేయడం లేదని అన్నారు. సొంత ఇండ్లు లేని పేదలుకు ఇంటి నిర్మాణం కు 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ పథకాన్ని భద్రాచలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినప్పటికీ నేటికీ అది అమలు జరగటం లేదని ఆయన విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని లేకుంటే ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ మహాసభలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు సున్నం గంగా, వై. వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి, యు. జ్యోతి, కుంజా శ్రీనివాస్, జీవన జ్యోతి, వార్డు కన్వీనర్ డి.కనకశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

### మహాసభలో రాజుపేట "ఏ" శాఖ నూతన కార్యదర్శిగా కాకా రమణ, చాకలి ఐలమ్మ శాక కార్యదర్శిగా గడ్డం నాగలక్ష్మిలు ఏకగ్రీవంగా ఎన్నిక

క్రాంతి విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు ! భద్రాచలం, అక్టోబర్ 01 (వాయిస్ టు డే ). భద్రాచలం లోని క్రాంతి విద్యాలయంలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా గుర్తించే బతుకమ్మ వేడుకలను క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బుధవారం నుండి పాఠశాలకు దసరా సెలవులు కావడంతో ముందుగానే చిన్నారులతో పాఠశాల యజమాన్యం బతుకమ్మ సంబరాన్ని జరిపింది. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చుకొని ఆటపాటలతో అలరించారు. దీంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాస రావు మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతకనిచ్చే అమ్మ అని అన్నారు. ఈ సృష్టి ద్వారా ప్రసాదించబడిన మన జీవితం పంచభూతాలైన ప్రకృతి శక్తుల వల్ల కులమతాలకు అతీతంగా సాఫీగా సాగిపోతుందన్నారు. ప్రకృతిని శక్తిగా భావించి పూజిస్తామన్నారు . ఆ శక్తి స్వరూపమే బతుకమ్మ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఐ .హేమ శిల్ప, అధ్యాపక అధ్యాపకేతర బృందంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



అనంత పురం అక్టోబర్ 01 వాయిస్ టుడే శింగనమల నియోజకవర్గం,బుక్కరాయసముద్రం మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యి పింఛన్ దారుల ఇంటింటికి వెళ్లి,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంపు కార్యక్రమం చేపట్టి,పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా కుటుంబానికి భరోసా ఇచ్చినారని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ కొనియాడారు.ప్రతి నెల 1వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు పంపిణీ....పేదలకు పండగ పర్వదినం అని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు.అలాగే గ్రామం మొత్తం తిరిగి మురికి కాలువలు శుభ్రం చేయాలని,అవసరమైన చోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,గ్రామంలో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.అలాగే చెన్నంపల్లి గ్రామానికి చెందిన నాగప్ప ఆధ్వర్యంలో వాల్మీకి కులానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.వారికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ వయె వృద్ధులను గౌరవించాలి..

**వయోవృద్ధులకు జిల్లా కేంద్రంలో సంక్షేమ భవన నిర్మాణం**

**జనరల్ హాస్పిటల్ నందు వయోవృద్ధుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, అక్టోబర్ 1(వాయిస్ టుడే ప్రతినిధి. ) ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ ,సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వయోవృద్ధులు ఆరోగ్యం, ఆస్థి ని ఎప్పుడూ కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమం కొరకు భవన నిర్మాణాన్ని డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వయోవృద్ధుల కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, వయోవృద్ధులు ఆస్పత్రికి వెళ్ళినప్పుడు వారిని సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ఈసారి జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చాల మంది తమను కొడుకులు పోషించడం లేదని తల్లిదండ్రులు రావడం చాలా బాధ వేసింది అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి శుక్రవారం వయోవృద్ధులు ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సమస్యలను, మెయింటినెన్స్ ఆర్డీవోలు చూస్తారని,వారి ఆస్థి,భూముల మార్పడి, జిల్లా అప్పిలేట్ ట్రిబునల్స్ కలెక్టర్ తో సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఒక కమిటీ ఏర్పాటు చేసి వయోవృద్ధుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ అన్నారు. వయోవృద్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులందరికీ కలెక్టర్ స్వయంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఓ నర్సింగరావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్పి రవికుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రాంబాబు, సెక్రెటరీ అమీర్ ఖాన్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, విజయమ్మ ,సావిత్రమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## హైడ్రా పేరుతో పేదల ఇళ్ళను తొలగిస్తే ఊరుకోం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**

సూర్యాపేట : అక్టోబర్1 వాయిస్ టుడే ప్రతినిధి). హైడ్రా పేరుతో సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న ఇందిరా నగర్ పేదల ఇండ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 30 వ వార్డు ఇందిరా నగర్ లో పేదలను కలిసి వారికి సంఘీభావం ప్రకటించి ఆయన మాట్లాడుతూ హైడ్రా పేరుతో సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువు పక్కన ఉన్న పేదల ఇండ్ల వద్ద అధికారులు మార్కింగ్ చెయ్యడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గత 60, 70సంవత్సరాల క్రితం కొనుగోలు చేసుకుని ఇండ్లకు కరెంటు, నీళ్లు, డోర్ నెంబర్లు తీసుకొని జీవిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజల జోలికి రావడం కరెక్ట్ కాదన్నారు. తక్షమే అధికారులు పెట్టినమార్కింగ్ లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమేఈ చర్యలను ఉపసంహరించుకోవాలని లేనియెడల పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులువీరబోయిన రవి, చిన్నపంగానరసయ్య, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పట్టణ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, షేక్ జహంగీర్,కోడి ఎల్లయ్య, ఉప్పుల రమేష్, కూసు బాలరాజ్ స్థానికులు పద్మ,కవిత,శివరాత్రిప్రమీల,సూరారపు పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయులకు దంత పరీక్షలు

నెల్లూరు, అక్టోబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి): అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొండారెడ్డి సూపర్స్పెషలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక స్టోన్ హౌస్ పేట, ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులకు దంత పరీక్షలు నిర్వహించారు. దంత సమస్యలకు సంబంధించి ఉపాద్యాయులు అడిగిన ప్రశ్నలు, అనుమానాలను హాస్పిటల్ డాక్టర్లు నివృత్తి చేశారు.తమ ఆసుపత్రి లో అత్యాధునిక దంతచికిత్సలు ఉన్నాయని నెల్లూరు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు తమ హాస్పిటల్ డాక్టర్లు ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



కోదాడ/అనంతగిరి: అక్టోబర్1(వాయిస్ టుడే ప్రతినిధి). : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తు,పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డివిమర్శించారు.మంగళవారంఅనంతగిరి మండలంఅమీనా బాధ గ్రామంలోసిపిఎం మండల కమిటీ సభ్యులుసాదే కోటేశ్వరరావుఅధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ అనంతగిరి మండల మూడవ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు వెంపటి ఉప్పమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఅనంతగిరి మండలంలో మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికనుసిపిఎంమండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ ప్రవేశపెట్టారు.ఈ మహాసభలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోటగోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుబెల్లంకొండ వెంకటేశ్వర్లు,మిట్ట గనుపుల ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శిరాపోలు సూర్యనారాయణ, సిఐటియు జిల్లా నాయకులుకె. వి.నారాయణ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసానికిషోర్, సిపిఎం మండల కమిటీ సభ్యులుఎందుకంటే జూట్టుకొండ వీరయ్య, గోపతి బిక్షమయ్య, గోపతి గోపయ్య, కొండమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, షేక్ కబీర్ సాహెబ్, బట్టలింగయ్య,సురభి లక్ష్మి, మన్యంపల్లి లక్ష్మణరావు, జుట్టు కొండ భవాని, వెంపటి శ్రీనుతదితరులు పాల్గొన్నారు.



## అంతర్ జిల్లాల ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

గణపవరం, అక్టోబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) : అంతర్ జిల్లాల ద్విచక్ర వాహనాల నేరాలకు పాల్పడుతున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఒక వ్యక్తిని ఇంతకు ముందే గణపవరం పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు 22 లక్షల రూపాయల విలువైన 29 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఈ కేసులో మొదటి నిందితుడు ఇచ్చిన సమాచారం పై మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టి చివరకు పరారీలో ఉన్న చప్పిడి ముసలయ్య ను మంగళవారం అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి 16 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు వీరి ఇరువురు కలిసి నేరాలు చేయగా మొత్తం 45 మోటార్ సైకిళ్ళ ను మరియు ఒక ఆటోను మొత్తం వెరసి 40 లక్షల రూపాయల విలువ గల చోరీ మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు నిడమర్రు సిఐ ఎం. సుభాష్ గణపవరం ఎస్ఐ మణి కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిశోర్ ఆదేశాలపై, ఏలూరు డిఎస్పీ డి. శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో నిడమర్రు సిఐ ఎం వి సుభాష్, గణపవరం సబ్-ఇన్స్పెక్టర్ ఏ. మణి కుమార్ మరియు సిబ్బంది కలిసి నేర నియంత్రణలో భాగంగా ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా మరియు తూర్పు గోదావరి జిల్లా, గుంటూరు జిల్లా పరిదిలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుచున్న కోయిలగూడెం మండలం గవరవరానికి చెందిన చప్పిడి ముసలయ్య ను అరెస్టు చేశారు. వీరు ఇరువురు కలిసి అంతర జిల్లాల ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడే వారిని పోలీసులు తెలిపారు. మొత్తంగా ఇద్దరి వద్ద నుంచి 40 లక్షల రూపాయల విలువైన 45 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీ అయిన ద్విచక్ర వాహనాలను ఆటోను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన గణపవరం సబ్-ఇన్స్పెక్టర్ ఏ. మణి కుమార్, సిబ్బంది శంకర్, హేమ సుందర్, కాంతయ్య,రత్న బాబు, సత్యనారాయణ, జగపతి బాబు లను జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ మన్యం రమేష్ బాబు

**రమేష్ బాబుని శాలువాతో సత్కరించి పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపిన ముదిగొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.అశోక్**




ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా డాక్టర్ మన్యం రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ గంధం నాగయ్య గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం శాంతినగర్ హైదరాబాద్ లో జరగగా మన ప్యానెల్ నుండి పోటీ చేసిన 12 మంది అభ్యర్థులకు 12 మంది క్లీన్ స్వీప్ తో గెలుపొందారు.. మొత్తం 678 మంది డాక్టర్లు ఉండగా మొత్తం 66 ఓట్లు పోలయ్యాయి.. ప్రెసిడెంట్ అభ్యర్థిగా గెలుపొందిన డాక్టర్ మన్యం రమేష్ బాబుకి 399 ఓట్లు పడగా ప్రత్యర్థి అభ్యర్థి డాక్టర్ ఎం నాగరాజు యాదవ్ కి 24 ఓట్లు పోలయ్యాయి 195 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.. ఈ సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలోని వెటర్నరీ హాస్పటల్ నందు వారిని శాలువాతో సత్కరించి పూల బొకేతో అభినందించి ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదిగి అందరికీ అండగా ఉండాలని ముదిగొండ మండల పశువైద్యాధికారి డాక్టర్ పి అశోక్ కోరారు.అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా డాక్టర్ మారం శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా డాక్టర్ గంధం నాగయ్య, కోశాధికారిగా శ్రీధర్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ బద్దం రాజేందర్ రెడ్డి డాక్టర్ కౌలూరి విజయలక్ష్మి, డాక్టర్ జనార్దన్ లకావత్, డాక్టర్ వడ్డేపల్లి రమేష్, లు గెలుపొందగా జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ కేతావత్ భాను నాయక్, డాక్టర్ నెల్లికొండ శ్రావణి గౌడ్, డాక్టర్ కండల సంతోష్ రెడ్డి, డాక్టర్ పూదూరి రాజ్ కుమార్ లు గెలుపొందారు.. గెలుపొందిన ప్రెసిడెంట్ డాక్టర్ మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల హక్కుల పోరాటానికై సంక్షేమానికి మరియు గౌరవం పెంపొందించే విధంగా కృషి చేస్తానని అన్నిటికంటే ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డిపార్ట్మెంట్ పునర్వ్యవస్థీకరణ ఫైల్ ని మరియు ఇతర ప్రధాన సమస్యలను ప్రభుత్వ సహకారంతో సాధించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి అశోక్ డి.ఎల్.డి.ఏ ఈఓ - డాక్టర్ కిషోర్ జెవీఓ ఇందిరమ్మ,విఏ కల్పన, అటెండర్లు మనిదీప్,ఇమ్రాన్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్: కలెక్టరు పి. ప్రశాంతి




రాజమహేంద్రవరం, అక్టోబర్1 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో యువ ఓటర్లు నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు,ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం ఎపి ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అమరావతి వెలగపూడి నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ ఎస్ ఆర్ 2025 పై సమీక్ష నిర్వహించారు.స్థానిక కలక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఇతర నియోజక వర్గ ఎలెక్టోరల్ అధికారులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు యువ ఓటర్ల నమోదు విషయంలో ఈ ఆర్ వో లు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2025 ప్రక్రియ లో జిల్లాలో 16,21,015 ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే చేపట్టినట్లు చెప్పారు. అందులో భాగంగా 16,20,284 (99.95%) నిర్ధారణ పూర్తి చేశామన్నారు. అక్టోబర్ 5 వ తేదీ నాటికి క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేయనున్నట్లు తెలిపారు.. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ , ఓటర్లు జాబిత తదితర అంశాల నేపథ్యంలో రాజకీయ పార్టీల తో అక్టోబరు 3 వ తేదిన సమావేశం నిర్వహించి, సమావేశ నిర్ణయాలకు అనుసరించి మినిట్స్ అందజేస్తామన్నారు.ఇంటింటి సర్వే ద్వారా 6283 మంది అబ్సెంటి ఓటర్లను, 1836 చిరునామా మార్పు జరిగిన, 6,187 మరణించిన ఓటర్ల ను గుర్తించినట్లు చెప్పారు. ఓటరు జాబితా డెమోగ్రఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి చెందిన 7,633 గుర్తించగా, ఫారం 8 రూపొందించడం ద్వారా 4929 సరి చెయ్యడం జరిగిందని తెలిపారు. యువ ఓటర్లు నమోదు కోసం జిల్లాలోని నన్నయ్య యూనివర్సిటీ, రెండు ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. కోసం డిఆర్డిఏ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ అధ్వర్యంలో నోడల్ టీం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్టోబరు 29 నాటికి డ్రాఫ్ట్ పబ్లికేషన్ కు ప్రకటన విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఏప్రిల్ 15 నుంచి సెప్టెంబరు 30 వరకు వివిధ క్లెయిమ్స్ లకు చెందిన ఫారం 6, 6ఏ, 7, 8 లని అనుసరించి 4,67,855 ఫారం లు వచ్చాయని, ఇప్పటి వరకు 4,65,383 క్లెయిమ్స్ పరిష్కరించామని, 2,349 ఈ ఆర్ వో లాగిన్ లో ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 123 ఇతర జిల్లా పరిధిలోని ఈ ఆర్ వో లు పరిష్కారం కోసం పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తిగత దరఖాస్తులకు చెంబ్రి 8,554 దరఖాస్తుల వచ్చాయని అన్నారు.4558 పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు (రాజమండ్రి రూరల్), మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ (రాజమండ్రి సీటీ) , డీఆర్వో జి. నరసింహులు, రాజమండ్రీ ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ (రాజానగరం) , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత (కొవ్వూరు) , ఎస్డిసి - కె ఎల్ శివ జ్యోతి (గోపాలపురం) , ఎస్డిసి - ఆర్ వి రమణ నాయక్ (నిడదవోలు) లు , అర్బన్ తహసిల్దార్ పి.హెచ్.జి .ఆర్.పాపారావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జి.అర్జున్ జ్ఞాపకార్థంగా సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జి అర్జున్ జ్ఞాపకార్థంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు రాందేవ్ లేడీస్ ఎంపోరియం, చాముండా ఎలక్ట్రికల్ వారి సహకారంతో గర్భిణులకు,డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందన్నారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జక్కం తిరుపతి, ఉష్శ్రీ సేవకులు భాస్కర్, కోలా గోపాల్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, కొండ శ్రీధర్, వినయ్, మల్లేష్, జితేందర్, మహేందర్ ప్రజాపత్, రమేష్ మాలి, విక్రమ్ కుమార్ డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం,



సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## బాలికోన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం, అక్టోబర్ 01 (వాయిస్ టు డే) భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. తాను కూడా ప్రభుత్వ స్కూల్లో చదువుకొనే వైద్యుడి గా ప్రజలకు సేవ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీసులతో ఇప్పుడు ఎమ్మెల్యే అయి మీ ముందుకు వచ్చాననీ ఆయన అన్నారు. మీరందరూ కూడా చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఎల్ఏ కోరారు. విద్యార్థులందరికీ విద్యతో పాటు, సమయానికి భోజనం సదుపాయాల్ని కూడా కల్పించాలని ఆయన సూచించారు. విద్యార్థుల తో వారి విద్యా బోధన, సౌకర్యాలు గురించి ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి తోటమల్ల రమా, జగదీష్ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాటమీద నిలబడే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..

### డీఎస్సీ ఫలితాల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత రెడ్డి



ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : ముదిగొండ మాది ప్రజా ప్రభుత్వం, నిరుద్యోగులకు భరోసా ఇచ్చే ప్రభుత్వం.. ప్రజలకు బాసటగా నిలిచే ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ముఖ్య అనుచరుడు దేవరపల్లి అనంత రెడ్డి అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక పథకాలను అమలు చేసిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, డిఎస్సీ ఫలితాలను విడుదల చేసి మరోసారి యువతకు భరోసా ఇచ్చే ప్రభుత్వం గా నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 11,062 మంది ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం 56 రోజుల లోనే మెగా డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన ప్రజా ప్రభుత్వంకు అభినందనలు తెలిపారు. ఇది చిత్తశుద్ధి అంటే అని కొనియాడారు. డీఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఏడాది లోపే మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించి వేలాది మంది నిరుద్యోగులను ఉపాధ్యాయులను చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి చేయూత

### పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్



వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 2హుస్నాబాద్ నియోజకవర్గం: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామంలో ఇటీవలే మరణించినటువంటి మైస కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అనంతరం మైస కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుమారులైన మైస చిరంజీవి మైస శ్రీనివాస్ లను పరామర్శించినారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తిగాఉందని ఆ భగవంతుడు మరింత సేవ చేసే భాగ్యం కల్పించినట్లయితే మండలంలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి మరింత ముందుగా వేగంగా సహాయం చేయడానికి తోడ్పడతానని సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెంచికలపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శీను సాముల మల్లారెడ్డి దాట్ల ప్రవీణ్ బోనగాని కరుణాకర్ కాళ్ల శీను తాళ్ల పెల్లి సంపత్ దాట్ల ప్రవీణ్ దాట్ల వీరయ్య కళ్యాణ్ మైసా శ్రీకాంత్ సూరారం గ్రామం మాజీ వార్డ్ మెంబర్ చెల్లూరు వేణు మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు కృష్ణవేణి టాలెంట్ విద్యార్థులతో

వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 2 హుస్నాబాద్ ప్రతినిధి: హుస్నాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ గారు మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం ఈ బతుకమ్మ పండుగ అని, భావితరాలకు ఈ పండుగ యొక్క విశిష్టత తెలిపాల్సిన అవసరం అందరికీ ఉన్నదని పేర్కొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ పద్ధతుల్లో వచ్చి బతుకమ్మలను అందంగా పేర్చి చక్కగా ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్ ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ ఇంచార్జ్ రామారావు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## న్యూ లక్ష్మీపురం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

ముదిగొండ మండలం అక్టోబర్ 1 వాయిస్ టుడే : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల న్యూ లక్ష్మీపురం నందు మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ ఉత్సవంలో పాల్గొన్న విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మరియు బతుకమ్మను తయారుచేసిన విద్యార్థులకు ఏఏపీసీ చైర్మన్ కోరట్ల పద్మ,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైత్రి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియ చేయనైనది అందరికీ బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ముగించారు.




## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 2024 (వాయిస్ టుడే) : విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బీరుకూరి ప్రవీణ్ బాబు అన్నారు. కాసిపేట మండలంలోని కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్ లలో మంగళవారం జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జవహర్ బాల్ మంచ్ పనిచేస్తుందన్నారు. మంచిర్యాల లోని హెల్త్ కేర్ ఆసుపత్రి నేత్రుత్వంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ వేముల కృష్ణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జవహర్ బాల్ మంచ్ ఇది కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఇది దేశంలోని 7 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో సంస్థ పనిచేస్తుందన్నారు. ఈనాటి పిల్లలే రేపటి పౌరులగా రూపాంతరం చెందుతారు కాబట్టి ఆనాడే జవహర్ లాల్ నెహ్రూ పిల్లలతో ప్రేమగా వారినీ ఆదరించేవారని వారి అడుగుజాడల్లో నడవడానికి ఈ సంస్థ పనిచేస్తోందని, అలాగే ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, భిన్నత్వంలో ఏకత్వం, వ్యవస్థలను బలోపేతం చేస్తే ఈ రోజు ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..



## ఆకేనపల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణ కేంద్రంలోని ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, పిల్లల మాతృమూర్తులనూ పసుపు, కుంకుమ, గంధం పెట్టి ఆహ్వానించారు. అందరూ తీరొక్క పువ్వులను సేకరించి రంగురంగుల బతుకమ్మలను పేర్చారు. మన తెలంగాణలో సాంప్రదాయకంగా తరతరాల నుండి వస్తున్నటువంటి బతుకమ్మ ఆటలను ప్రైవేటు డీజే పాటలను అనుసరించకుండా నాటి విలువైన అర్థాలతో కూడిన పాటలను పాడుకుంటూ చప్పట్లు కొడుతూ మన తెలంగాణ బతుకమ్మ పండుగను పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు కే జ్యోతి, వివో వనిత, అంగన్వాడి టీచర్ సాన పద్మ, విద్యార్థుల తల్లులు సిద్ధం సత్యమ్మ, ఎగ్గే రవీణ, యాదనవేణి స్వప్న, కాలువ సత్యావతి, గుమ్ముల కమలమ్మ, రవళి, తోటపల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షునిగా చిలుక రాజనర్సు ఎన్నిక



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గోమాస రాజం అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గతంలో మూడు నెలల క్రితం దళిత సంఘాల అధ్యక్ష పదవికి తన వ్యక్తిగత కారణాల చేత రాజీనామా చేసిన దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు చిలక రాజనర్సు ని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు వెళ్లి కలిసి సంఘం ఐక్యత కోసం, ఎస్సీ కమిటీ భవన నిర్మాణం, అభివృద్ధి కోసం కలిసి పని చేయవలసినదిగా కోరగా దానికి గత అధ్యక్షుడు చిలక రాజనర్సు సానుకూలంగా స్పందించి దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడుగా ఇప్పుడు కొనసాగుతున్న గోమాస రాజం తప్పుకోవడం వలన నాయకుల కోరిక మేరకు తిరిగి అధ్యక్షుడిగా కొనసాగుటకు మనస్ఫూర్తిగా అంగీకరించడం జరిగింది. ఇక నుండి ఎస్సీ కమిటీ హాల్ అభివృద్ధి కొరకు అదేవిధంగా దళిత సామాజిక వర్గాల హక్కుల కొరకు దళితుల ఆత్మ గౌరవం కోసం దళిత సంఘాల ఐక్యవేదికను మరింత బలోపేతం చేసుకొని ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు గోమాస రాజాం, దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ కళాలి నరసయ్య, ఉపాధ్యక్షులు భతుళ్ళ రాజలింగు, ఉపాధ్యక్షులు మాసం మురళి, చీఫ్ అడ్వైజర్ గంగారపు రమేష్, కార్యదర్శి కారంగుల మల్లేష్, కార్యదర్శి దాసరి బానయ్య, కోశాధికారి కాసర్ల రాజనర్సు, కార్యదర్శి సబ్బాని రాజనర్సు, కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ప్రచార కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్, కార్యదర్శి- సంఘం సలహాదారులు కళ్లెపెల్లి నవీన్, ఏనగందుల శివాజీ, బెడ్డల మహేందర్, కుష్ణపెల్లి నారాయణ, పాముల రాజలింగు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరగకుండా ఉండేందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: సీఐ శశిధర్ రెడ్డి



మందమర్రి అక్టోబర్ 1 (వాయిస్ టుడే): మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు దసరా సెలవులకు వేరే ప్రాంతాలకు వెళ్లే వారు సర్కిల్ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని సిఐ శశిధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవులలో విహారయాత్రలు, తీర్థయాత్రలు, ఊళ్ళకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ,ఇదే అదనుగా దొంగలు చేతివటం ప్రదర్శిస్తారని అన్నారు. ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంతవరకు ఇంట్లో బంగారు నగలు, నగదు, ఉంటే వాటిని బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవడం మంచిదని, ఎక్కువ రోజులు ఊళ్ళకు వెళ్లేవారు విలువైన వస్తువులు వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ప్రజలు తమ కాలనీలో ఇల్లు పరిసరాలు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అన్నారు. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలని,పోలీస్ స్టేషన్ నెంబర్ ,విధుల్లో వచ్చే బ్లూ కోర్స్, పెట్రోల్ కార్ సిబ్బంది యొక్క నెంబర్ దగ్గర ఉంచుకోవాలి అన్నారు. నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం అవుతుందని అన్నారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టమని ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని, రాత్రి వేళల్లో విధుల్లో బస్తీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మందమర్రి సర్కిల్ పరిధిలో నేను సైతం కమ్యూనిటీ అనే కార్యక్రమం ద్వారా ప్రజలు, దాతల, సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.సీసీ కెమెరాల ద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు.కాలనీలలో, గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## రాజశేఖర్‌ను సన్మానించిన కలెక్టర్ వి జీతేష్ పాటిల్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 1) మంగళవారం కొత్తగూడెం కలెక్టరేట్లో మొక్కల రాజశేఖర్ ను ఘనంగా సన్మానించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోడీ తన ప్రసంగంలో ప్రతిరోజు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణలో ఎంతో బాధ్యతగా పనిచేస్తున్న మొక్కల రాజశేఖర్ ని అభినందించిన సందర్భంగా ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇన్చార్జి సిపిఓ కే సంజీవరావు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి సామాజిక సేవకులు లగడపాటి రమేష్ చంద్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 1 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూల తో పండుగ వైభవంగా జరిగింది. దసరా సెలవులకు ముందు చివరి పని దినం అయిన మంగళవారం కళాశాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక విభాగం, ఎన్ఎస్ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

**బతుకమ్మ ఆటలు, సంప్రదాయ పాటలు..**

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరై బతుకమ్మ ఆడారు. ఇతర అధ్యాపకులు అందరూ కూడా బతుకమ్మ సంబరాల్లో భాగస్వామ్యం అయ్యారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాల ప్రాంగణం అంతా కళకళలాడింది. సాయంత్రం వరకు బతుకమ్మ ఆడిన విద్యార్థినులు, అధ్యాపకులు సాయంత్రానికి బతుకమ్మలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఆనందంగా సత్తుపిండి, మిఠాయిలు పంచుకున్నారు. మల్ల ఏడాదికి మళ్ళీ రా బతుకమ్మ అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ టి రేణు బాబు గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.




## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలి

**కాకినాడ కలెక్టరేట్ ముందు నిరసన దీక్షలు..**

**విద్యార్థి యువజన సంఘాల నాయకుల డిమాండ్..**

కాకినాడ అక్టోబర్ 1 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకినాడ కలెక్టరేట్ ఎదుట విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాలను సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేష బాబ్జి, సిహెచ్ రాజకుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, పెద్దిరెడ్డి సత్యనారాయణ దండలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగ సూరిబాబు, విద్యార్థి జేఏసీ బుల్లి రాజు, పిడిఎస్ యు(వి) జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని, ఉద్యోగుల బలవంతపు బదిలీలు తక్షణం నిలుపుదల చేయాలని, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని, సొంత గనులు కేటాయించాలని, విశాఖ ఉక్కును సెయిల్ లో వీలీనం చేయాలని అన్నారు. అలాగే రాష్ట్ర కూటమి ప్రభుత్వం లడ్డుపై కాకుండా విద్యార్థుల భవిష్యత్తుకై పని చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ 32 మంది బలిదానాలతో ఏర్పడిందని, అలాంటి సంస్థను ప్రైవేటు కరణ చేయడం దురదృష్టకరమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వలన సుమారు 20 లక్షల కుటుంబాలు బ్రతుకుతున్నాయని, ఇది దేశ సంపదని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటీకరణ ఆపకుంటే ఉమ్మడి ప్రజా సంఘాల కార్యచరణ సిద్ధం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, మణికంఠ, చిన్ని, లోవరాజు, గోపాలం, జయరాం, ఆదర్శ కార్తీక్, చెక్కల అమృత, సూర్య, ఏఐవైఎఫ్ నాయకులు ఎం.వీరబాబు, జామి సింహాద్రి, అనిల్, విద్యార్థి జేఏసీ నాయకులు పిడిఎస్యు నాయకులు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికయినా నాగపురి క్రీడా కారులకు అభినందన

వాయిస్ టుడే అక్టోబర్ 1 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా అండర్ 17 హ్యాండ్బాల్ రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయినా ( జడ్పీహెచ్ఎస్ )నాగపురి విద్యార్థులు, బాలు, హారిక, స్వాతి లను హెచ్ఎం . ఎలికట్టే అయిలయ్య అభినందనలు తెలిపారు...జాతీయ స్థాయి కి కూడా ఎంపిక కావాలని... కోరారు.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణ మూర్తి, నిరుపమ, పద్మ, విజయ్ కుమార్, మనోజ్ కుమార్, మాదవి, ప్రకాష్ రెడ్డి, యాదగిరి, స్వర్ణ కుమార్, కనకలింగం, రాజేశ్వరి, ఫహీం సుల్తానా, ఉమర్ స్వామి లు పాల్గొన్నారు.



# అత్యాచార నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలి

**కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నరసింహ**

**కురుమ సంఘం ఆధ్వర్యంలో చేర్యాలలో భారీ రాస్తారోకో**



వాయిస్ టుడే అక్టోబర్ 1 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని కురుమ యువ చైతన్య సమితి కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువన్నపేట ఘటనకు నిరసనగా చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గంటపాటు భారీ రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో హుటా హుటిన పోలీసులు చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేయండంతో తోపులాటల మధ్య ధర్నా విరమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన 7వ తరగతి చదువుతున్న మైనర్ బాలిక పై అదే గ్రామానికి చెందిన 22 ఏళ్ల ముస్లిం యువకుడు అత్యాచారం చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. అభం శుభం తెలవని చిన్నారిపై లైంగిక దాడి చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ కేసును నీరుగార్చకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపట్టి గతంలో శంషాబాద్ ఎయిర్ పోర్ట్, వరంగల్ జరిగిన యాసిడ్ దాడి నిందితులకు ఏ విధంగా వేశారో అదే తరహాలో ఈ నిందితున్ని బహిరంగంగా ఎన్కౌంటర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీస పార్వతి- సత్యనారాయణ, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, జయ మల్లేశం, నియోజకవర్గ అధ్యక్షులు ఓరుగంటి శంకర్, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు గౌడ రాజ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, కేవైసీఎస్ రాష్ట్ర నాయకుడు అందే అశోక్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు రాజు, జంగిలి యాదగిరి, బైకని కమలాకర్, కామల్ల అనిల్ కుమార్, కురుమ సంఘం సీనియర్ జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, బండారి సతీష్, దయ్యాల రాజు, మీస చిన్న సత్యనారాయణ, బండారి సిద్దయ్య, బండారి అంజయ్య, ఏగుర్ల మల్లేశం, ఏగుర్ల ఎల్లయ్య, శేట్టే కొమురయ్య, శిగుళ్ల బీరయ్య, బొప్పనపల్లి కర్ణకర్, మ్యాక యాదగిరి, కాలి దుర్గ ప్రసాద్, నంగి చంద్రం, సూర సంపత్, అందే బాబు, ఒగ్గు తిరుపతి, ముద్దల్ల యాదయ్య, ముద్దల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## దక్షణాది... రాష్ట్రావ్యాపార సామ్రాజ్యం

**బిసి యువ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిరుమలగిరి అంజి**



మిర్యాలగూడ అక్టోబర్ 1 (వాయిస్ టుడే): మొన్నటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా వాళ్ళ వ్యాపారాల వాళ్ళ మన తెలంగాణ సామాన్య వ్యాపార ప్రజలు పడుతున్న ఇబ్బంది మనం చూస్తూన్నాం... కానీ నేడు వాళ్ళ వ్యాపారం వాళ్ళ మన నల్గొండ జిల్లా కూడా ధాటి ఈ రోజు మన మిర్యాలగూడ లో వాళ్ళ వ్యాపారం సామ్రాజ్యం తో ఇప్పటికే ఎన్నో సామాన్య వ్యాపారులు ఇబ్బందులు పడి, బయటికి చెప్పుకోలేక నరక యాతన పడుతున్న పరిస్థితి ఉంది.కిరాణం,మొబైల్,మొబైల్ ఎక్సరీస్,ప్లంబర్, సానిటరీ, సీలింగ్, బట్టలు,చెప్పులు, పాన్ షాప్, టివి ఎలక్ట్రిక్,ప్లైవుడ్, కార్పెంటర్,పెయింటింగ్, ఐరన్,టైల్స్, సిమెంట్,వ్యాపారాలు చేస్తూ, మన మిర్యాలగూడ సామాన్య చిన్న, వ్యాపారుల దెగర నుంచి పెద్ద వ్యాపారుల దాకా మన పొట్ట కొట్టె పరిస్థితి వచ్చింది,దీని వల్ల కనీసం కడుపు నిండా అన్నం, కంటి నిండా నిద్ర పోయే పరిస్థితి కూడా లేని జీవితాలుగా మన మిర్యాలగూడ వ్యాపారుల పరిస్థితి తయారు అయింది,పిల్లలు స్కూల్, కాలేజ్, ఫీజులు, ఇంటి కిరాయిలు, షాప్ కిరాయిలు, గుమస్తా జీతాలు కూడా వెళ్ళాక నానా అప్పుల పాలు అయి ఆత్మహత్య లు చేసుకునే పరిస్థితి వచ్చింది. కూడా ఇవే కాకుండా ఆఖరికి హొటల్ లో ప్లేట్ లు కడిగే ఉపాధి కూడా వాళ్లే చేస్తున్న పరిస్థితి.ఇక మన మిర్యాలగూడ వ్యాపారులు బ్రతికేది ఎలా, కాబట్టి మిర్యాలగూడ వ్యాపారులు లు అందరూ ఏకం అయ్యి మన వ్యాపారాలు, మన బ్రతుకులు మార్చుకోక పోతే రాబోయే రోజులలో ఆ దక్షానది వ్యాపారుల దెగర మనం జీతగాళ్ళం అయే పరిస్థితి వస్తది... సొంత వ్యాపారం అనేది కనుమరుగు అయిపోయే పరిస్థితి... దీన్ని మన మిర్యాలగూడ లో ప్రతి వ్యాపారస్తుడు ఈ ఉద్యమం లో పాల్గొని మన బ్రతుకులు మనం కాపాడుకోవాలి అని మనవి చేశారు.

## వంటగదిలో అంగన్వాడీ సరుకులు

**చెట్లు నీడలోని అంగన్వాడి విద్యార్థులు విద్య అభ్యాసం**



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 1: నవాబ్ పేట మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామం ఆమ్లెట్ విలేజి అయినా రుక్కంపల్లి లో అంగన్వాడీ భవనం లేక మండల పరిషత్ పాఠశాలలో ఉన్న వంటగదిలో అంగన్వాడీ విద్య కొనసాగుతుంది.ఆ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది గోడలు నెర్రలు పారిపోయి కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.భవనం పైన ఉన్న రేకులు కూడా విరిగిపోయి భారీ వర్షం వస్తే విద్యార్థులు తడసిపోవలసిందే అని అంటున్నారు.ఈ విషయం పై అంగన్వాడీ కార్యకర్త పద్మమ్మ ను అడుగగా ఇది ఒక్కటే ఖాళీగా ఉంది అని తప్పని పరిస్థితుల్లో ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు.ప్రైవేటు అద్దె ఇంట్లో ఉందామని ఎవరిని అడిగినా కిరాయి ఇస్తామన్నా ఇవ్వడం లేదు అని ఆమె చెప్పారు.అంగన్వాడి విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టి పెట్టి నూతన భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి అఆ విద్యార్థులకు భవనం నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఈ విషయం పై ఐసీడీఎస్ సూపర్వైజర్ ను వివరణ కోరగా అంగన్వాడి భవనం పై అధికారులకు ఎన్నోసార్లు చెప్పడం జరిగిందని ఫోన్ లో సమాదానం అందజేశారు.

## ఉదండాపూర్ అక్రమాలు గుర్తించడానికి ప్రతి ఇంటికి తిరుగుతా

**అధికారులు అప్రమత్తం గా ఉండాలి.**

**అక్రమాలు ఎవరు చేసినా వదిలి పెట్టను: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల, అక్టోబర్ 1 : ఉదండాపూర్ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో అక్రమాలు అడ్డుకోవడానికి, బోగస్ వ్యక్తులను గుర్తించడానికి అవసరమైతే తాను ఇల్లిల్లూ తిరుగుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు .

ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు ప్రాంతాల్లో భూములకు, గ్రామాల్లో కుటుంబాలకు పరిహారం చెల్లింపులో గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ కు చెందిన నాయకులు అక్రమాలు చేయడానికి భూముల రికార్డులను ట్యా%శీ%పర్ చేసి ప్రభుత్వ భూములను కూడా తమవిగా చూపించి పరిహారం మొత్తాలను తీసుకోవడం తో పాటు ఇతరుల భూములకు సంబంధించి రావాల్సిన మొత్తాలను కూడా తమ బినామీ ఖాతాల కు మళ్లించుకున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని మంగళవారం మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అలాగే ఆర్ అండ్ ఆర్ కింద వచ్చే పరిహారాన్ని కూడా స్వాహా చేయడానికి గ్రామానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లతో బోగస్ కుటుంబాలను కూడా జాబితాలో చేర్చారని కూడా తన దృష్టికి వచ్చిందని చెప్పారు. అయితే ఇలాంటి అక్రమాలు ఎవరు చేసినా, వాటి వెనుక ఎంతటి పెద్ద మనుషులు సహించేది లేదని హెచ్చరించారు. పోలేపల్లి పంచాయితీ లో జరిగిన అక్రమాలను గురించి తాను అధికారులకు ఫిర్యాదు చేయడం, అధికారుల విచారణ లో అవి నిజమేనని తేలిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాబోయే ఆరు నెలల కాలంలో ఉదండాపూర్ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో అధికారులు కూడా అవార్డు పాస్ చేయడానికి ముందుగానే అక్రమాలు గుర్తించి వాటిని సరిదిద్దే ప్రయత్నం చేయాలని కోరారు. అక్రమాలకు అధికారులు సహకరించిన దాఖలాలు ఉంటే వారిపై కూడా చర్యలకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు. బోగస్ కుటుంబాలను గుర్తించడానికి తానే స్వయంగా ప్రతి గడపకు తిరుగుతానని ప్రకటించారు. ఈ విషయం లో జరిగిన అక్రమాలను గురించి తన దృష్టికి తీసుకురావాలని, బాధితులు జడ్చర్ల లోని తన క్యాంపు కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు

## తెలంగాణ అస్తిత్వానికి, సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

**బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ**



మిర్యాలగూడ అక్టోబర్ 1 (వాయిస్ టుడే )తెలంగాణ అస్తిత్వానికి, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందన్నారు.






# స్టైల్ యూనియన్ 17వ బ్రాంచ్ ప్రారంభోత్సవం

**ప్రారంభించిన - టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జంట కార్పోరేషన్ల మేయర్లు**

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 01 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ప్రధాన రహదారి అన్నపూర్ణ కాలనీ కమాన్, పిల్లర్ నెంబర్ 90వద్ద స్టైల్ యూనియన్ బట్టల షోరూమ్ ను టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జంట కార్పొరేషన్ల మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్,పీర్జాదిగూడ బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. జంట కార్పొరేషన్లు అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు అందుబాటులో సరియైన ధరల్లో వస్త్ర సముదాయం రావడం సంతోషకరమన్నారు. మునుముందు మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షి బట్టల షోరూం స్టైల్ యూనియన్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.